ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 22, మార్చి 2026 | 16 పేజీలు





16లో

# భక్తులతో కిక్కిరిసిన భద్రగిరి

- సీఎం సమీక్షలో కీలక నిర్ణయాలు
- ఆగమశాస్త్రానికి భంగం లేకుండా అభివృద్ధి
- సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు
- మూడు దశల్లో భద్రాచలం డెవలప్‌మెంట్
- భక్తులకు ఎటువంటి అంతరాయం లేకుండా పనులు
- గోదావరి పుష్కరాలే లక్ష్యం
- ముందస్తు ప్రణాళికలపై సీఎం దృష్టి



# భద్రాద్రి మహాక్షేత్రానికి మహా రూపకల్పన

2లో

- యాత్రికుల సౌకర్యాల విస్తరణకు బాటలు
- భూసేకరణ పూర్తితో డిజైన్లపై సీఎం సమీక్ష
- 2027 మార్చి 31 డెడ్‌లైన్
- తొలి దశ పనులు పూర్తి చేయాలన్న సీఎం లక్ష్యం
- భద్రాద్రిని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా భారీ ప్రణాళికలు

భద్రాచలం ప్రభాతవార్త : భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయం అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆలయ పవిత్రత, సంప్రదాయాలను కాపాడుతూ అభివృద్ధి జరగాలని ఆయన స్పష్టంగా సూచించారు. " ఆధ్యాత్మికతే ప్రాధాన్యం" అన్న భావనతో ఆగమశాస్త్రాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఆదేశించారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కోల్డ్ స్టోరేజ్‌లో మంటలు

- స్టోరేజీలో 13వేల క్వింటాళ్ల మిర్చి
- తక్షణ చర్యలు చేపట్టిన అగ్నిమాపక శాఖ
- పరిస్థితిని సమీక్షిస్తున్న అధికార యంత్రాంగం



2లో

మధిర మార్చి 21 ప్రభాతవార్త విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మధిర మండల పరిధిలోని ఆప్కూర్ గ్రామంలో ఉన్న బాలాజీ కోల్డ్ స్టోరేజ్ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రాథమిక సమాచారం మేరకు శనివారం మధ్యాహ్నం సమయంలో స్టోరేజ్ లో పనిచేస్తున్న సిబ్బంది భోజన విరామానికి వెళ్లి తిరిగి వచ్చిన సమయంలో పొగ వాసన వస్తున్న విషయాన్ని గమనించి పరిశీలించిన క్రమంలో స్టోరేజ్ నాలుగో అంతస్తులో మంటలు అంటుకున్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ విషయాన్ని వెంటనే స్టోరేజీ యాజమాన్యానికి అగ్నిమాపక శాఖకు పోలీసు యంత్రాంగానికి సమాచారం అందించడం జరిగినట్లు తెలిసింది.

## రెవెన్యూలో కోటరీలు

2లో

- దస్త్రానికో రేటు.. లేదంటే రిజెక్ట్
- దళారుల నీడలో.. అధికారి పబ్బం
- రెవెన్యూలో కోట రాజ్యం..
- దస్త్రం కదలాలంటే కాసులే మార్గం!
- దస్త్రానికో రేటు.. ఇవ్వకపోతే రిజెక్ట్
- రెవెన్యూలో దందా బహిర్గతం!
- దళారుల చేతిలో రెవెన్యూ.. అధికారుల పబ్బం గుట్టు రట్టు!
- సేవలకు రేట్లు ఫిక్స్.. రెవెన్యూలో అవినీతి రెచ్చిపోతోంది!
- కోట లేకపోతే ఫైల్ కదలదు.. ప్రజలపై రెవెన్యూ భారం!



ఇల్లందు, మార్చి 21, ప్రభాతవార్త: రెవెన్యూ శాఖలో "కోట రీల్లు" మళ్లీ గట్టిగా వినిపిస్తున్నాయి. దస్త్రం కదలాలంటే "రేటు" తప్పనిసరి అన్న ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. లేకపోతే ఫైల్ రిజెక్ట్ అనే భయంతో ప్రజలు నిస్సహాయంగా దళారుల ద్వారానే పనులు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

గల్లంతైన మరో ఇరువురు యువకుల

## మృతదేహాలు లభ్యం

శోకసంద్రంలో భద్రాచలం

పండుగ వేళల్లో అలుముకున్న విషాదఛాయలు





2లో

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం సమీపంలోని కొల్లుగూడెం గోదావరి నది వద్ద స్నానానికి వెళ్ళి ప్రమాదవశాత్తు ఐదుగురు బీ.టెక్ విద్యార్థులు శుక్రవారం ఉదయం గల్లంతైన విషయం విధితమే. కాగా సమాచారం అందు కున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూనవరం, ఎటపాక, భద్రాచలం పోలీసులు సమన్వయంతో అగ్నిమాపక శాఖ, గజ ఈతగాళ్ళ సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా సాయంత్రం లోపు భద్రాచలం పట్టణానికి చెందిన పొడిచేటి అభిరామ్(19), చారుగుళ్ళ శ్రీకర్(21)లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా ఉయ్యూరుకు చెందిన నవదీప్(19)ల మృతదేహాలు లభ్యమయ్యాయి.



# భద్రాద్రి మహాక్షేత్రానికి మహా రూపకల్పన

సీఎం సమీక్షలో కీలక నిర్ణయాలు

ఆగమశాస్త్రానికి భంగం లేకుండా అభివృద్ధి

సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు

మూడు దశల్లో భద్రాచలం డెవలప్‌మెంట్

భక్తులకు ఎటువంటి అంతరాయం లేకుండా పనులు

గోదావరి పుష్కరాలే లక్ష్యం – ముందస్తు ప్రణాళికలపై సీఎం దృష్టి

యాత్రికుల సౌకర్యాల విస్తరణకు బాటలు

భూసేకరణ పూర్తితో డిజైన్లపై సీఎం సమీక్ష

**2027 మార్చి 31 డెడ్‌లైన్**

తొలి దశ పనులు పూర్తి చేయాలన్న సీఎం లక్ష్యం

భద్రాద్రిని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా భారీ ప్రణాళికలు

**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయం అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆలయ పవిత్రత, సంప్రదాయాలను కాపాడుతూ అభివృద్ధి జరగాలని ఆయన స్పష్టంగా సూచించారు. " ఆధ్యాత్మికతే ప్రాధాన్యం" అన్న భావనతో ఆగమశాస్త్రాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఆదేశించారు.

### మంత్రుల సమక్షంలో కీలక చర్చలు

సమగ్ర అభివృద్ధికి దిశానిర్దేశంఈ సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అధికారులు, దేవాదాయ శాఖ ప్రతినిధులు, ఆలయ పూజారులు కూడా హాజరై అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. ఇప్పటివరకు పూర్తయిన భూసేకరణ ఆధారంగా రూపొందించిన వివిధ అభివృద్ధి డిజైన్లను సీఎం పరిశీలించారు. ప్రతి నిర్మాణం ఆలయ సహజత్వానికి భంగం కలిగించకుండా ఉండాలని ప్రత్యేకంగా సూచించారు.

### మూడు దశల్లో అభివృద్ధి – భక్తులకు ఇబ్బందులు లేకుండా అమలు

భక్తుల రద్దీ, పూజా విధానాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా మూడు దశల్లో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఇది భక్తుల అనుభవాన్ని మెరుగుపరచడమే కాకుండా, క్షేత్ర గౌరవాన్ని పెంచే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు.

### గోదావరి పుష్కరాలకు ప్రత్యేక ప్రణాళికలు

వచ్చే గోదావరి పుష్కరాలు నాటికి పూర్తి చేయగల పనులను ముందుగానే గుర్తించి తొలి దశ ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం పేర్కొన్నారు. పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు సన్నాహాలు అవసరమని తెలిపారు.

### ఘాట్స్ నిర్మాణం – యాత్రికులకు సౌకర్యాల విస్తరణ

గోదావరి తీరంలో ఘాట్స్ నిర్మాణం, అభివృద్ధి పనులు పుష్కరాల ప్రణాళికలకు అనుగుణంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఇది భక్తులకు సురక్షిత స్నాన సదుపాయాలు కల్పించడంలో కీలకం కానుంది.

### 2027 మార్చి 31 లక్ష్యం – తొలి దశ పూరి

2027 మార్చి 31 నాటికి తొలి దశ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని అధికారులు కృషి చేయాలని సీఎం ఆదేశించారు. ఇది భద్రాచలం అభివృద్ధిలో మైలురాయిగా నిలవనుంది. పుష్కరాలు ముగిసిన తరువాత మిగతా అభివృద్ధి పనుల కోసం ఇప్పటినుంచే ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. దీర్ఘకాలికంగా భద్రాద్రిని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఇది కీలక నిర్ణయం. ఏదేమైనా భద్రాచలం ఆలయ అభివృద్ధి కేవలం మౌలిక సదుపాయాల పెంపు కాకుండా, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుతూ భక్తుల అనుభూతిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సమీక్ష స్పష్టంగా తెలియజేసింది.

# గల్లంతైన మరో ఇరువురు యువకుల మృతదేహాలు లభ్యం

శోకసంద్రంలో భద్రాచలం

పండుగ వేళల్లో అలుముకున్న విషాధఛాయలు

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం సమీపంలోని కొల్లుగూడెం గోదావరి నది వద్ద స్నానానికి వెళ్ళి ప్రమాదవశాత్తు ఐదుగురు బీ.టెక్ విద్యార్థులు శుక్రవారం ఉదయం గల్లంతైన విషయం విధితమే. కాగా సమాచారం అందు కున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూనవరం, ఎటపాక, భద్రాచలం పోలీసులు సమన్వయంతో అగ్నిమాపక శాఖ, గజ ఈతగాళ్ళ సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా సాయంత్రం లోపు భద్రాచలం పట్టణానికి చెందిన పొడిచేటి అభిరామ్(19), చారుగుళ్ళ శ్రీకర్(21)లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా ఉయ్యూరుకు చెందిన నవదీప్(19)ల మృతదేహాలు లభ్యమయ్యాయి. అదేవిధంగా మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టగా తేజ తేజ(19), పాశం సతీష్ కుమార్(19) లు శనివారం ఉదయం 8 గంటలకు విగత జీవులుగా బయటకు తేలారు. దీంతో వైద్యాధికారులు అక్కడే పోస్టుమార్టం నిర్వహించగా, సంబంధిత అధికారులు పంచనామా నిర్వహించి మృతదే హాలను కుటుంబసభ్యులకు అప్పగించారు.

### శోకసంద్రంలో భద్రాచలం

ప్రమాదవశాత్తు గోదావరిలో లోతు అంచనా వేయకుండా మునిగిపోయిన వారిలో పట్టణానికి చెందిన తండ్రి చారుగుండ్ల రామకృష్ణ, భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో విశ్రాంత ప్రధానార్చకుడుగా విధులు నిర్వహించిన పొడిచేటి రామచంద్రాచార్యులు మనువడు పొడిచేటి అభిరామ్.



రామకృష్ణ ప్రముఖ వ్యాపారవేత్తగా, సీనియర్ జర్నలిస్టుగా రాణిస్తున్నారు. కాగా వీరి పట్టణవాసులకు సుపరిచితులు కావడంతో భద్రాచలం పట్టణం శోకసంద్రంలో అలుముకుంది. నిత్యం అందుబాటులో ఉంటూ చిరునవ్వుతో ప్రతి ఒక్కరిని పలకరించే వీరికి భగవంతుడు ఇటువంటి శిక్ష వేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి బాధ వర్ణనాతీతం. ఇది చూసిన ప్రతి ఒక్కరి కంట తడి పెట్టారు.

### పండుగ వేళల్లో అలుముకున్న విషాధఛాయలు

ఉగాది పండుగ మరుసటి రోజే పిడుగు లాంటి వార్తతో భద్రాచలం ఉలిక్కి పడింది. ఒకే సారి ఏకంగా ఐదుగురు యువకులు గోదావరి నదిలో పడి మరణించిన విష యాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అదేవిధంగా శనివారం రంజాన్ వేళ సైతం పండుగ వాతావరణం భద్రాచలం కనిపించ లేదు. ఎప్పుడు మనసామరస్యానికి ప్రతీకగా ఉండే భద్రగిరి తమ మిత్రుళ్ళ కుమారులు చనిపోవడంతో ముస్లింలు ఉపవాస దీక్షలను సైతం త్వరగా ముగించుకుని తమ మిత్రుల కుటుంబాన్ని ఓదార్చడానికి పయనమయ్యారు. దీంతో పండుగ వేళ భద్రాచలంలో తీవ్ర విషాధఛాయలు అలుముకున్నాయి.



# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కోల్డ్ స్టోరేజ్‌లో మంటలు

మొదటిపేజీ తరువాయి

సమాచారం అందుకున్న మధిర అగ్నిమాపక అధికారి టి. బాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద తీవ్రతను నిలువరించేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. కాగా ప్రమాదం స్టోరేజ్ చివరి అంతస్తు అయిన నాలుగో అంతస్తులో ఉన్నట్లు గుర్తించిన సిబ్బంది పై అంతస్తులలో నీటిని పిచికారి చేసేందుకు ప్రయత్నించిన క్రమంలో తీవ్రమైన మంటలు ఎగసిపడడం అంతే ప్రమాదకరమైన రీతిలో పొగ తో అంతస్తు కు ఉన్న ద్వారము తలుపులు బద్దలు కావడంతో సిబ్బంది కిందికి దిగారు. కోల్డ్ స్టోరేజీ లో అంటుకున్న మంటలను ఆర్పేందుకు స్థానికంగా ఉన్న అగ్నిమాపక శకటం కు అదనంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కల్లూరు వైరా ప్రాంతాల నుండి అదనపు ఫైరింజలను తీసుకువచ్చి స్టోరేజ్ కి నలుదిశల నీటిని పంపింగ్ చేసే చర్యలను వేగవంతం చేశారు. అయినప్పటికీ పూర్తిస్థాయిలో మంటలను అదుపు చేసే పరిస్థితి మృగ్యంగా మారిందని తెలిసింది.

### స్టోరేజీలో 13వేల క్వింటాళ్ల మిర్చి

అగ్ని ప్రమాదానికి గురైన కోల్డ్ స్టోరేజీలో కుమారు 13వేల క్వింటాళ్ల మిర్చి భద్రపరిచి ఉన్నట్లు యాజమాన్యం ప్రతినిధి వనమా శ్రీనివాసబాబు తెలిపారు. ప్రమాదానికి సంబంధించి తనకు సిబ్బంది అందించిన సమాచారం మాత్రమే తెలుసునని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ద్వారా ప్రమాదం ఎలా జరిగిందనేది తెలియాల్సి ఉందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

### ప్రమాదం తీవ్రమయ్యే అవకాశం

కోల్డ్ స్టోరేజ్ లో అగ్ని ప్రమాదం జరిగిన క్రమంలో మంటలు ఎగసిపడటం దానిద్వారా మిర్చి తగలబడి పోతుండడం వలన ఏర్పడే తీవ్రమైన ఘాటు తో కూడిన పొగతో ఆత్కూరు గ్రామ పరిధిలో శ్వాస తీసుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు మంటలు అదుపులోకి రాకుంటే మరింత పరిస్థితి విషమించి స్టోరేజ్ నిర్మాణానికి నష్టం జరగడమే కాక ప్రమాదం ద్వారా ప్రస్తుతమయ్యే మంటలతో ఈ ప్రాంతంలో నివాస ప్రాంతాలకు ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వెలువడుతున్నాయి.

### గతంలోనూ మధిరలో అగ్నికి ఆహుతైన స్టోరేజీ

మధిర మండల పరిధిలోని ఇల్లందులపాడు గ్రామంలో 14 ఏళ్ల క్రితం ఓ కోల్డ్ స్టోరేజీలో అగ్నిప్రమాదం సంభవించింది. ఆ స్టోరేజీ గ్రామానికి దూరంగా ఉండటం ప్రమాద పరిస్థితులపై స్థానిక శాసనసభ్యులుగా ఉన్న ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో హైదరాబాదు నుండి అగ్నిమాపక ఫైర్ ఇంజన్లను తీసుకువచ్చి ప్రమాదాన్ని నిలువరించేందుకు కృషి చేశారు. ప్రస్తుతం కూడా ఈ మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు మెట్రోపాలిటన్ సిటీలలో మాత్రమే అందుబాటులో ఉండే ప్రత్యేక ఫైర్ ఇంజన్లను తెప్పించాల్సిన అవసరం కనిపిస్తోంది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న డిప్యూటీ సీఎం తక్షణ చర్యలను చేపట్టాలని ఆదేశించినట్లు సమాచారం. ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు కోల్డ్ స్టోరేజీలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుందన్న సమాచారంతో అక్కడికి చేరుకున్న రైతులు పెద్ద ఎత్తున తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమ సరుకును తీసుకువెళ్తామని చెప్పినప్పటికీ కూలీలు లేరన్న కారణంతో వాయిదా వేశారని ప్రస్తుతం ప్రమాదం జరగడంతో తమకు తీరని నష్టం జరిగిందని పలువురు రైతులు పేర్కొనడం కనిపించింది. పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు అగ్నిమాపక శాఖ అధికారి తో పాటు సిబ్బంది సీఐ దోమల రమేష్ పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రస్తుతం 3 ఫైర్ ఇంజన్లు మంటలను ఆర్పే చర్యలను వేగవంతం చేసినట్లు మధిర ఫైర్ ఆఫీసర్ టి. బాలకృష్ణ తెలిపారు. ప్రమాదానికి సంబంధించి పోల్ స్టోరేజ్ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రెవెన్యూలో కోటరీలు

దస్త్రానికో రేటు.. లేదంటే రిజెక్ట్

దళారుల నీడలో.. అధికారి పబ్బం

రెవెన్యూలో కోట రాజ్యం.. దస్త్రం కదలాలంటే కాసులే మార్గం!

దస్త్రానికో రేటు.. ఇవ్వకపోతే రిజెక్ట్ రెవెన్యూలో దందా బహిర్గతం!

దళారుల చేతిలో రెవెన్యూ.. అధికారుల పబ్బం గుట్టు రట్టు!

సేవలకు రేట్లు ఫిక్స్.. రెవెన్యూలో అవినీతి రెచ్చిపోతోంది!

కోట లేకపోతే ఫైల్ కదలదు.. ప్రజలపై రెవెన్యూ భారం!

**ఇల్లందు, మార్చి 21, ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖలో "కోట రీళ్లు" మళ్లీ గట్టిగా వినిపిస్తున్నాయి. దస్త్రం కదలాలంటే "రేటు" తప్పనిసరి అన్న ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. లేకపోతే ఫైల్ రిజెక్ట్ అనే భయంతో ప్రజలు నిస్సహాయంగా దళారుల ద్వారానే పనులు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

### రెవెన్యూలో కోట రీళ్లు..

ప్రజలకు మోత గ్రామీణ స్థాయిలో మొదలైన ఈ అక్రమ వ్యవహారం మండల కార్యాలయాల దాకా వ్యాపించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి దస్త్రానికి ఫిక్స్‌డ్ రేటు ఉండటం, అది చెల్లించకపోతే ఫైల్‌ను తిరస్కరించడం సాధారణమైందని బాధితులు చెబుతున్నారు.

### దస్త్రానికో రేటు.. లేదంటే రిజెక్ట్

పట్టాదారు పాస్‌బుక్ మార్పులు, వారసత్వ నమోదు, భూ సర్వేలు, ఆదాయకుల ధృవీకరణ పత్రాల జారీ వంటి సేవలకు దరఖాస్తు చేసిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "ఎంత త్వరగా పని కావాలి?" అన్నదానిపై రేటు నిర్ణయమవుతుందని సమాచారం. డబ్బు ఇవ్వకపోతే చిన్న చిన్న కారణాలతో దరఖాస్తులు తిరస్కరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### దళారుల నీడలో అధికారుల పబ్బం

రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే దళారులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అధికారులు నేరుగా డబ్బులు తీసుకోకుండా, మధ్యవర్తుల ద్వారా వసూళ్లు జరుగుతున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. దీంతో దళారులే అసలు అధికారుల్లుగా మారి ప్రజలపై ఒత్తిడి తెస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజల ఆవేదన.. డబ్బు లేకపోతే న్యాయం లేదా?"

రోజూ కార్యాలయాల చుట్టూ తిరిగినా పని జరగక, చివరకు దళారుల సహాయం తీసుకోవాల్సి వస్తోందని ప్రజలు చెబుతున్నారు. పేదలు, రైతులు, విద్యార్థులు ఎక్కువగా నష్టపోతున్న వర్గాలుగా కనిపిస్తున్నారు.

### అధికారుల స్పందన ఏమిటి?

ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందిస్తూ "అక్రమాలకు తావు ఇవ్వమని" చెబుతున్నప్పటికీ, భూస్థాయి పరిస్థితుల్లో మాత్రం మార్పు కనిపించడం లేదని విమర్శలు వస్తున్నాయి. కొన్ని చోట్ల సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు ఇచ్చినా వ్యవస్థలో మార్పు రాలేదని స్థానికులు అంటున్నారు.

## ఉన్మాదరహిత సమానత్వ సమసమాజంతోనే ప్రపంచ శాంతి..

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

*కొణిజర్ల మార్చి 21ప్రభాత వార్త :*

ప్రపంచ దేశాలు, ప్రజలందరూ ఉన్మాద భావజాలాన్ని వీడి, స్వేచ్ఛతో కూడిన లౌకిక సమానత్వ సమసమాజాన్ని నిర్మించడం ద్వారానే ప్రపంచ శాంతి సాకారం అవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈద్ ముబారక్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నాడు మండల పరిధిలో తనికెళ్ళ గ్రామంలో యూటిఎఫ్ జిల్లా నాయకులు షేక్ రంజాన్ ఆధ్వర్యంలో



ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నేటి ప్రపంచ దేశాల్లో అమెరికా లాంటి కొందరు దేశధ్యక్షులు ఆధిపత్య యుద్ధోన్మాద కాంక్షతో దేశాల మధ్య , కులాల మధ్య , సంపదల మధ్య విద్వేషాలు రెచ్చగోడుతూ పెల్లుబికి అలుముకున్న యుద్ధ రక్కసి ప్రభావంతో ప్రజల బతుకులపై బండపడి కూరుకుపోవడంతో , అన్నిరకాల వస్తువుల ధరలు పెరగడమే కాకుండా, వండుకోవడానికి గ్యాస్ బండ దొరికే పరిస్థితి లేకపోవడం దుర్భర స్థితికి నిదర్శనమని, ఇట్టి యుద్ధోన్మాదాన్ని తన్ని తరమాలంటే ప్రపంచ దేశాల ప్రజలందరూ, వారి వారి దేశాల మధ్య కుల, మత, వర్గ, బేధ తారతమ్యాలు వదిలి లౌకికమైన స్నేహ పూర్వక, సమానత్వ సమసమాజ స్థాపనకి ముందుకు సాగి ప్రపంచ శాంతి సాకారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గడ్డం రాజశేఖర్, తాళ్లపల్లి కృష్ణ, వీరబాబు చెరుకుమల్లి కుటుంబరావు, గడల భాస్కర్, విష్ణుమూర్తి, బోయినపల్లి శ్రీనివాసరావు, చల్లా నారాయణ, జోనబోయిన నరసింహారావు, లింగాల చిన్నదానయ్య, పేరసాని సుధ, పద్మనీ తిలకం మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 29వ తేదీన ఏన్కూరు గురుకుల బాలుర పాఠశాలలో ఉచిత ఫిజి యోథెరపీ రిహాబిలిటేషన్ మెగా వైద్య శిబిరం

### మిషన్ వాక్ పౌండర్ డాక్టర్ బాదావతు రవి.

*ఏన్కూరు, మార్చి 21, ప్రభాతవార్త :*



ఈనెల 29వ తేదీన మండల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్ర గు రుకుల బాలుర పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో ఉచిత ఫిజియో థెరపీ రిహాబిలిటేషన్ మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గురుకుల పా ఠశాల పూర్వ విద్యార్థి..మిషన్ వాక్ పౌండర్ డాక్టర్ బాదావతు రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తాను చదువుకున్న ఈప్రాంత ప్రజలకు సేవ చేయా లనే ఉద్దేశంతో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత 15 ఏ ళ్లుగా మిషన్ వాక్ ద్వారా హైదరాబాదు. .బెంగళూరు. .పూణే..జైపూర్..డీల్లీ.. బ్రాంచ్ ల ద్వారా వేలాది మంది రోగులకు నడకను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఫిజియోథెరపీలో ఆటిజం. ఆలస్యంగా నడక..మాట్లాడడం..న రాల బలహీనత..జన్యు సమస్యలు..వెన్నెముక గాయాలు..పుట్టుకతో వచ్చి న కాళ్ల వంకరలు..పక్షవాతం..మెదడు గాయాలు..మోకాళ్ల నొప్పితో నరక యాతన పడే రోగులకు నడకను అందించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో 40మంది డాక్టర్లు పాల్గొని సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో వివిధ రకాల సమస్యలతో బాధపడే రోగులు ఈ ఉచిత వైద్య శిబిరా న్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అశ్వాపురం మండలంలో ఇసుక ట్రాక్టర్లు పట్టివేత, కేసు నమోదు

*అశ్వాపురం, ప్రభాతవార్త మార్చి 21:*

అశ్వాపురం మండలంలోని అమ్మగారిపల్లి గోదావరి పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి శనివారం ఉదయం పట్టుకొని పి డి పిపి యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు



## కామేపల్లి మండల బిఆర్ఎస్ లోనాయకత్వాన్ని ప్రక్షాళన చేయాలి

### పార్టీ బలోపేతం పై ప్రత్యేక దృష్టి సారించాలి

### ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసే యువతను ప్రోత్సహించాలి

### జిల్లా బిఆర్ఎస్ నాయకులు శెట్టి శ్రీనివాస్

*కామేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల బిఆర్ఎస్ లో నాయ కత్వాన్ని ప్రక్షాళన చేయాలని, పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు శెట్టి శ్రీనివాస్‌జిల్లా, నియోజకవర్గ పార్టీ పెద్దలను, ప్రజా ప్రతినిధులను, అధిష్టాన వర్గాన్నికోరారు. కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసం గించారు. మండలంలో నాయకత్వం వహి స్తున్న మండల నాయకుల పనితీరు పట్ల 11 గ్రామ పంచాయితీల పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మండల నాయకులు అజ్మీర రాజు నాయక్, నాగండ్ల లక్ష్మణ్ చౌదరి, కొనకంచి శంకర్ నాయకత్వంలో 11 గ్రామ పంచాయితీల కార్యకర్తలు, సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా నేత శెట్టి శ్రీనివాస్ వద్ద మండల నాయకుల ఒంటెద్దు పోకడల పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. దీంతో శ్రీనివాస్ స్పందించారు. మండల పరిధిలోని పార్టీ కర్తకర్తలకు అండగా ఉం టానని అన్నివేళలా అందుబాటులో ఉం టానని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ దిమ్మెల నిర్మాణాలు చేపట్టాలని, ప్రతి గద్దె నిర్మానానికి రూ.5000 తన వంతు సహా యంగా అందజేస్తానని తెలిపారు. గత కొన్నేళ్లుగా పార్టీకి నాయకత్వం వహిస్తున్నుండల నాయకులు వ్యవహార శైలిని మార్చుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో ఉన్న కార్యకర్తలను కలుపుకొని పోవాలని అజ్మీర రాజు డిమాండ్ చేశారు. యువత కు ప్రాధాన్యతను ఇచ్చి పార్టీ బలోపేతాని కి తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో లకావత్ లాలు, జర్పుల రాజేష్, ఆదూరి ప్రసాద్, నాగండ్ల లక్ష్మణ్ చౌదరి, అంగ డాల నరేష్, కంపసాటి సురేష్, కొనకంచి శంకర్ రావు, అజ్మీరా బన్సీలాల్, ముత్తి బోయిన రామ్మూర్తి, తాటిపల్లి నరసింహారా వు, పాలే మధు, లకావత్ రాములు, పెరుగు రాము, పగడారపు రాంమూర్తి, చిప్పలపల్లి శ్రీనివాసరావు, దుద్దుకూరి రాంబాబు, కల్తీ పాపారావు, ఈసం భాస్కర్, శెట్టి వసంతరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత యువత మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంగడాల నరేష్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో సేవలందించేది తమను నమ్ముకున్న వారికి సహాయం చేయటానికి తప్ప కాంట్రాక్టుల కోసమో, టెండర్ల కోసమో కాదని కేవలం గుర్తింపు కోసమని అన్నారు. బిఆర్ ఎస్ పార్టీ లో ప్రస్తుతం అది కరువై పోయిందని, భవి ష్యత్తు లో అలా జరగకుండా కష్టపడ్డా ప్రతి కార్యకర్తకి సము చిత స్థానం లభించాలి అని కోరారు.






## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ మృతి

*కూసుమంచి, మార్చి21 (ప్రభాతవార్త) :*

11కేవీ విద్యుత్ వైర్లు ప్రమాదవశాత్తు తగిలి ఓ వ్యక్తి మరణించిన ఘటన కూసుమంచి మండలంలోని బికారీతండా గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..గ్రామానికి చెందిన బానోత్ శ్రీను (44) ట్రాక్టర్ డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం బికారీతండా గ్రామానికి చెందిన క్రిష్ణ అనే రైతువరిపొలం కోస్తుండగా వడ్లు బయటికి తోలేక్రమంలో ట్రాక్టర్ ట్రక్కుకి ఉన్న ఇనప పైపు తాకడంతో డ్రైవింగ్ చేస్తున్న శ్రీనుకు విద్యుత్ షాక్ తగిలింది. వెంటనే స్థానికులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారని, శ్రీను భార్య బానోత్ కవిత ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ముష్టబండలో ఆగిఉన్న బొలెరోను ఢీ కొన్న లారీ

*దమ్మపేట, మార్చి 21 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ముష్టిబండ మొద్దులగూడెం గ్రామాల మధ్య శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఎపిలోని తాడువాయి గ్రామం నుంచి తిరువూరుకు సుమారు 4వేల బాతులతో వెళ్తున్న బొలెరో వాహనం,



ముష్టిబండ సమీపంలోని ఒక ధాబా వద్ద రోడ్డుపక్కన నిలిపి ఉంచారు. అదే సమయంలో మొక్కజొన్న లోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి ఆగి ఉన్న బొలెరోను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి రెండు వాహనాలు రోడ్డుపక్కకు దూసుకెళ్లాయి. బొలెరోలో ఉన్న బాతుల్లో దాదాపు 3వేలకు పైగా అక్కడికక్కడే మృతి చెందాయి. లారీలో ఉన్న ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న దమ్మపేట పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం అశ్వరావుపేట ఆసుపత్రికి తరలించారు. పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఖమ్మం జిల్లాలో అగ్ని ప్రమాదాలు... భారీగా ఆస్తి నష్టం

*ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :*

ఖమ్మం జిల్లాలో ఆదివారం జరిగిన వేరువేరు అగ్ని ప్రమాదాల్లో భారీగా ఆస్తి నష్టం చోటుచేసుకుంది. జిల్లాలో ఖమ్మం నగరం తో పాటు మదిరలో జరిగిన ప్రమాదాల్లో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం నగరం లోని రోటరీ నగర్ లో ఉన్న ఎలక్ట్రికల్ బైక్ షోరూం లో ఒకసారిగా మంటలు చెలరేగాయి. దీంతో షోరూంలో ఉన్న ఎలక్ట్రికల్ బైకులు మంటలకు ఆహుతి అయ్యాయి. మంటల కారణంగా దట్టమైన అలుముకుంది ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు, అగ్ని మాపక శాఖ అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. షార్ట్ సర్క్యూట్ వల్లనే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చునని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అదేవిధంగా మధిర మండలం ఆత్మనూరు సమీపాన గల శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ లో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కోల్డ్ స్టోరేజ్ లో నిల్వ ఉంచిన మిర్చి బస్తాలు ఖాళీ బూడిదైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెల రేగినట్లు కోల్డ్ స్టోరేజ్ సిబ్బంది పోలీసులకు తెలిపారు. సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు అగ్ని మాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఈ రెండు అగ్నిప్రమాదాలలో భారీగా ఆస్తి నష్టం జరిగినప్పటికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని పోలీసులు వెల్లడించారు. వేసవికాలంలో విద్యుత్తు పరికరాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారులు సూచిస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్‌గా జి.లక్ష్మణ్ కుమార్

**- విభిన్న కళలకు గాను రాష్ట్ర స్థాయి లో గుర్తింపు**

**చర్ల, మార్చి 21 ( ప్రభాతవార్త ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సాహిత్య, సాంస్కృతిక సంస్థ శ్రీ శ్రీ కళావేదికకి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్‌గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలానికి చెందిన ప్రముఖ కళాకారుడు, విద్యావేత్త జి.లక్ష్మణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల స్థానిక కళాకారులు, సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**- అద్భుత కళా ప్రస్థానం**

లక్ష్మణ్ కుమార్ కేవలం ఒక పదవికే పరిమితం కాకుండా, అపారమైన ప్రతిభావంతుడు. సుమారు 60 మంది సినీ, రాజకీయ ప్రముఖుల గళాలను యథాతథంగా పలికించగల అద్భుతమైన కంఠస్వరం (మిమిక్రీ) ఆయన సొంతం.కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో 2003 సంవత్సరం లో నిర్వహించిన యువజన ఉత్సవాలలో మిమిక్రీ ప్రదర్శన చేసి మిమిక్రీ మాంత్రికుడు నూరేళ్ళ వేణుమాధవ్ చేతుల మీదుగా ప్రశంసా అందుకున్నారు, కళాకారుడిగానే కాకుండా, కలం పట్టిన కవిగా 300లకు పైగా పాటలను సుమారు 1000 కవితలకు పైగా రచించి తన సాహితీ తృష్ణను చాటుకున్నారు.

**- ప్రఖ్యాత వేదికలపై ప్రదర్శనలు**

హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక రవీంద్ర భారతి, త్యాగరాయ గానసభ (చిక్కడపల్లి), పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, విజయవాడ మరియు ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రం, ప్రసాద్ కలర్ లాబ్ హైదరాబాద్ వంటి ఎన్నో వేదికలపై వందలాది ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

**- విద్యావేత్తగా, జర్నలిస్టుగా రాణింపు**

ఆయన విద్యాభ్యాసం కూడా ఎంతో స్ఫూర్తిదాయకం. ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), బి.ఇడి మరియు ఎల్.ఎల్.బి (ఎల్ ఎల్ బి) వంటి ఉన్నత విద్యను పూర్తి చేసి, ప్రస్తుతం ఒక కళాశాలకు ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సామాజిక స్పృహతో జర్నలిస్టుగా కూడా తన కలాన్ని సంధిస్తు ,గళాన్ని వినిపిస్తూ అడుగులు వేస్తున్నారు.

**- షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్‌గా నటుడిగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు**

పాఠశాల దశ నుండే నాటిక ప్రదర్శనలు ఇస్తూ 2022 వ సంవత్సరం లో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న రోజుల్లో ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్ ఎస్ ఎస్ యూత్ ఫెస్టివల్ జరిగినది ఆ కార్యక్రమానికి భద్రాచలం డిగ్రీ కళాశాల తరుపున అధ్యాపకులు మరియన్న ,కృష్ణ , ఆధ్వర్యం లో పలు విభాగాలనుండి విద్యార్ధి కళాకారులు పోటీపడగా లక్ష్మణ్ కుమార్ మరియు మిత్రులు రవి ప్రసాద్ ,మరియు బాలు లు కలిసి నటించిన ....... నాటిక ప్రదర్శనలు జిల్లా స్థాయిలో సెకండ్ బహుమతి రావడం జరిగినది ఆ రోజుల్లోనే భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పేరు తేవడం జరిగింది , అంచెలంచెలుగా నటన పై పట్టు సాధించి ఏలూరు 2018 లో జరిగిన "చిన్న సినిమా పెద్ద సందేశం " అనే ట్యాగ్ తో నిర్వహించిన షార్ట్ ఫిల్మ్ కాంపిటీషన్ లో 8 రాష్ట్రాల నుండి 80 షార్ట్ ఫిల్మ్స్ పాల్గొన్న ఈ పోటీలో లక్ష్మణ్ కుమార్ ఒక్కడే నటించిన "ఒంటరి వ్యసనం" అనే షార్ట్ ఫిలిం కి బెస్ట్ యాక్టర్ అవార్డ్ దక్కించుకోవడం గమనార్హం ,అదే స్ఫూర్తి తో అదే స్ఫూర్తి తో ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు నిర్వహించిన బతుకమ్మ ఫిల్మ్ ఫెస్టివ 2025 లో చర్ల మండలం లోని ఆదివాసీలతో కలిసి అదికర్మయోగి అనే షార్ట్ ఫిలిం నిర్మించి పోటీల్లో గట్టి కాంపిటీషన్ ఇచ్చి సినిప్రముకుల ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన్ని పలువురు అభినందనలు తెలిపారు.




## మహిళలకు ఆర్థికంగా చేకూర్పు ఇస్తున్న భద్రగిరి మార్ట్

**భద్రాచలం,ప్రభాతవార్త:** శనివారం భద్రాచలం పట్టణంలోని శ్రీ దమ్మక్క



జాయింట్ లీయాబిలిటీ గ్రూప్ ద్వారా తయారు చేస్తున్న సబ్బులు, షాంపూలు నాణ్యమైన, మన్నికంగా ఉండేలా మరియు సుచి శుభ్రత పాటించి తయారు చేస్తున్నా సబ్బులు, షాంపూలు గృహ అవసరాలకు అవసరం పడే ఆహార పదార్థాలు, మిల్లెట్ మ్యాజిక్ బిస్కెట్లు తయారు చేసిన విధానాన్ని ముఖ్యంగా వారు కొనుగోలు చేసిన ఇతర ముడి సరుకులు శుద్ధి చేసి అన్ని రకాల ఆరోగ్యాన్ని ఇచ్చే తయారు చేస్తున్న సబ్బులు, షాంపూలు, మిల్లెట్ మ్యాజిక్ బిస్కెట్లు, వివిధ రకాల పచ్చళ్ళు టమాట, మామిడి, ఉసిరికాయ, ఇంకేం పచ్చళ్ళు ఉంటే ఏ బాబు టమాటా మామిడి ఉసిరికాయ, నిమ్మకాయ పచ్చళ్ళు తయారు చేసే విధానాన్ని పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు.అన్ని రకాల పోషకాలు, ఆరోగ్యాన్ని ఇచ్చే పలు రకాల నూనెలను భద్రాచలంలో ఏర్పాటు చేస్తున్న భద్రగిరి మార్టులో కొనుగోలుదారులకు సరసమైన ధరలకు అందించడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సిబ్బంది సాయి చంద్,




భూదేవి, విజయలక్ష్మి శ్రీ, వెంకటలక్ష్మి శ్రీ, మణి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ప్రార్థనలు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు శనివారం ఘనంగా నిర్వహించారు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష్మీ నగరం సీతారాంపురం గ్రామాల్లో ఉన్న మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఒకరికొకరు ఆ లింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని పలువురు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో ఈద్‌ఉల్‌ఫితర్



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** నెలరోజులుగా కఠోర ఉపవాసాలు చేసి నేడు ఈద్‌ఉల్‌ఫితర్ (రంజాన్) నమాజ్ ను శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో ముస్లిమ్ సోదరులు ఘనంగా పండగ జరుపుకున్నారు.బూర్గంపహాడ్ మండల పరిధిలోని అన్ని మసీదులలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో అల్లాను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రాచీన గొమ్మూరు ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు . కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బోర్డు కు తగిన ఏర్పాట్లను జామ మస్జీద్ కమిటీ వారు ఏర్పాటు చేశారు. గడ్డ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపకంగా "హదీస్"కనుగుణంగా నడుచుకోవడమే అల్లాహ్ మార్గం రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం జింకలగూడెం గ్రామంనందు మైనారిటీ సోదరులు ఏర్పాటుచేసుకున్న ఈద్గా వద్ద ప్రార్థనలు చేసి.అల్లా ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మతపెద్దలు,మైనారిటీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి హితాన్ని కోరే పవిత్రమైన పండుగ రంజాన్

**- పెద్ద మసీద్ ఈద్గా లో రంజాన్ వేడుకలు**

**- మహమ్మద్ ఖాన్**



**సారపాక,ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా శనివారం సారపాక పెద్ద మస్జిద్ ఎ దావత్ ఈద్గా తాళ్లగుమ్మూరు లో శనివారం ఈద్ ఉల్ఫితర్ నమాజ్ ను ముస్లిం మత పెద్దలతో, ముస్లిం సోదరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ నమాజును పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవాళి హితాన్ని ఆకాంక్షి ంచే పవిత్రమైన రంజాన్ పర్వదినం అందరిలోనుసోదర భావాన్ని పెంపొందించి. కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షి స్తూ.. అనంతరం సుమారు 700 మంది ఈద్గాలో ప్రశాంతమైన వాతావరణంలో నమాజును పాటించి ఒకరిని ఒకరు కలింగం చేసుకొని ఈద్ ఉల్ఫితర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసం మీ జీవితంలో సుఖసంతోషాలను, శాంతిని నింపాలని కోరుకుంటూఅల్లాహ్ దీవెనలు ఎల్లప్పుడూ మీపై ఉండాలని, మీ ప్రతి ప్రార్థన ఫలించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి స్తుప్రేమ, సహనం, దాతృత్వం.. ఈ పండుగ మనకు నేర్పే గొప్ప పాఠాలు. ఈ పవిత్ర పండుగ మీ ఇంట్లో వెలుగులు నింపాలనిరంజాన్ మాసం నేర్పిన క్రమశిక్షణ, భక్తి మీ జీవితాంతం తోడుండాలని కోరుకుంటున్నా అని తెలియజేశారు. మస్జీద్ కమిటీల సదరులు మస్తాన్, గుల్ మొహమ్మద్, రహమత్ పాషా, ముస్లిం మత పెద్దలు సయ్యద్ అహ్మద్ ద్ ఎక్స్ ఎంపీపీ సైదులు పఠాన్ మహబూబ్ ఖాన్, సయ్యద్ వలి, ఎస్ ఎన్ కే టి సుభాని, ఎస్ ఎం షఫీ, షేక్ పాషా జలాల్, కాజా, సాబీర్, రసూల్, టిఆర్ఎస్ నాయకులు ఖాదర్ బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాకూబ్ పాషా, అన్వర్,అక్బర్ రఫీ తదితర ముస్లిం పెద్దలు రాజకీయ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంత నిర్వహణకు వేలం పాటలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్త దంతెనం గ్రామపంచాయతీలోనున్న సీతారాంపురం గ్రామంలో శనివారం జరిగే సంత నిర్వహణకు వేలం పాటలు ఈనెల 25వ తేదీన కొత్త దంతెనం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పొడియం సుబ్బారావు అధ్యక్షతన వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు 2026 27 సంవత్సరానికి గాను సంత నిర్వహణకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు కొత్తదంతెనం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఈనెల 25 వ తేదీ ఉదయం 10 గంటలకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు గ్రామపంచాయతీ నియమ నిబంధనలు పాటించాలని తుది నిర్ణయం గ్రామపంచాయతీ అధికారుల దేనని ఆయన తెలిపారు.

## బడ్జెట్లో కార్మిక రంగానికి తీవ్ర అన్యాయం

**- ఏజే రమేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి**

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:** భద్రాచలంరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన



బడ్జెట్లో కార్మిక రంగానికి మొండి చేసిపించి తీవ్ర అన్యాయానికి పూనుకున్నారని అధ్యక్ష భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ఆరోపించారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక రంగానికి బడ్జెట్లో జరిగిన అన్యాయంపై నిరసిస్తూ బడ్జెట్ పత్రాలను తగలబెట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగిన సభలో ఏ జే రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కింగ్ వర్కర్లకు వేతనాలు పెంచే విధంగా బడ్జెట్లో నిధులు కేటాయించలేదని అన్నారు.

## ప్రతి కుటుంబానికి భరోసా.. సంక్షేమానికి పెద్దపీట.

### ఇది ప్రజల బడ్జెట్!

**ఆరోగ్యం..విద్య..సంక్షేమ రంగాలకు అత్యంత ప్రాధాన్యం శుభ సూచకం**

**.కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు.**

ఏన్కూరు,మార్చి 21,ప్రభాతవార్త :

ప్రతి కుటుంబానికి భరోసా..సంక్షేమానికి పెద్దపీట అని కాంగ్రెస్ యూత్ మం డల అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు అన్నారు.మండల కేంద్రమైన ఏన్కూ రులో విలేఖరులతో నిమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..



ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బ డ్జె ట్ ప్రజల బడ్జెట్ అని..ఆరోగ్యం..విద్య..సంక్షేమ రంగాలకు పెద్దపీట వేయ డం శుభ సూచికమని ఆయన అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హా మీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు కేటాయించడం కాంగ్రెస్ ప్ర భుత్వం పనితీరుకు నిదర్శనం అని ఆయన అన్నారు.వ్యవసాయానికి రూ.2 3,179 కోట్లు..విద్యా రంగానికి దాదాపు రూ.26,674 కోట్లు..సాగునీటి రంగా నికి రూ.22,615 కోట్లు..పంచాయతీరాజ్ శాఖకు రూ 33,688 కోట్లు..ఎస్సీ.. ఎస్టీ..బీసీ మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేయడం..దేశ చరిత్రలోనే తొలిసా రి అని..ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపుదిద్దుకున్న ఈ బడ్జెట్ తెలంగాణను ప్రగతిపదంలో తీసుకెళ్తుందని ఆయన అన్నారు.ప్రజల ఆరోగ్య ము జీవిత బీమాకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అని అన్నారు.ఆరోగ్య శా ఖకు రూ.13,679 కోట్లు కేటాయించి..కోటి15 లక్షల కుటుంబాలకు బీమా భ రోసా కల్పిస్తూ..ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశ పెడుతు న్నట్లు ప్రకటించడం..దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం అని ఇలాంటి మహత్తర మైన పథకం ఏ రాష్ట్రంలోను లేదని ఆయన అన్నారు.ఇంటర్మీడియట్ చదు వుకునే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ప్రకటించడం..విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి నిదర్శనం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్ ను రూపొందిం చి నూతన ఒరవడితో ముందుకు వెళ్లడం శుభ పరిణామం అని ఆయన అ న్నారు.

## రంజాన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 21 :



మణుగూరు మండలంలో శనివారం రంజాన్ వేడుకల్లో పినపాక మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు మణుగూరు మండలం సంతోష్ నగర్ గ్రామంలో ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ కుటుంబ సభ్యులతో కలిసి సేమియా స్వీకరించి వారి కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేగుల సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కామేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన రేగుల సుధాకర్ ఇటీవల మృతి చెందారు.మృతుని కుటుంబ సభ్యులకు రూ.5 వేలను తిరుమల సేవ ఫౌండేషన్ నిర్వాహకుడు చల్లా తిరుమల రావు ఆర్థిక సహాయంగా శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రేగళ్ల శ్రీరామ్, పాయల వెంకన్న, శ్రీనివాస్, సాయి కుమార్ ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి.

### ఎస్ఐ నార బోయిన సంధ్య.

ఏన్కూరు,మార్చి 21, ప్రభాతవార్త :

పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్ఐ నారబోయిన సం ధ్య తల్లిదండ్రులను కోరారు.విలేఖరులతో ఎస్ఐ నారబోయిన సంధ్య మా ట్లాడుతూ..ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు ముగిసిపో యాయని ..హైస్కూల్ విద్యార్థులకు ఒంటిపూట బడులు నడుస్తున్నందున విద్యార్థులు కాలవలకు.. చెరువులకు..వెళ్లకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులు




దేనని ఆ మె అన్నారు.సరదాల కోసం ఈతకు వెళ్లి..ఈత రాకుండా ప్రమాదవశాత్తు కా లవల్లోకి వెళ్లి ప్రమాదాన్ని కొని తెచ్చుకోవద్దని ఆమె అన్నారు.మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వద్దని తల్లిదండ్రులకు ఆమె సూచించారు.త్రిబుల్ రైడింగ్ తో మితిమీరిన వేగంతో రీల్స్ కోసం వెళ్లి ప్రమాదాలకు బారిన పడవద్దు అని.. కుటుంబాలకు గుండె కోత మిగిల్చ వద్దని ఆమె అన్నారు.గంజాయి మత్తు ప దార్థాలకు..మద్యానికి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆమె అన్నా రు.మత్తు కోసం యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆమె కోరారు.చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని..చదువుతూనే జీవితంలో మా ర్పు సాధ్యమవు తుందని..ఉన్న ఒక్క జీవితంలో క్రమశిక్షణతో కూడిన విద్య ను అభ్యసించి సమాజానికి మేలు జరిగే విధంగా ఉన్నతమైన విద్యను అభ్య సించి మంచి పేరు తీసుకుని రావాలని..ఉద్యోగాలు చేస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని..గ్రామానికి..జన్మనిచ్చిన తల్లిదండ్రులకు..విద్య నేర్పిన ఉపా ధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు ఆమె పి లుపునిచ్చారు.

## గోవింద్రాల లో చేతిపంపుల ఫ్లషింగ్, మరమ్మతులు

కామేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామం లో వేసవిలో తాగునీటి సమస్యను పరిష్క రించేందుకు ముందస్తుగా చేతిపంపుల ఫ్లషింగ్, మరమ్మతులు సర్పంచ్ బానోత్ కమల దేవయ్య ఆధ్వర్యంలో శనివారం విజయవంతంగా నిర్వహించారు.ఈ కా ర్యక్రమంలో ఉప సర్పంచ్ ఆలోత్ తారా శివ ముఖ్య పాత్ర పోషించారు.గ్రామ ప్రజ లకు శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో పాడైన,సరిగా పనిచేయని హ్యాం డ్ బోంవెల్స్ ను గుర్తించి,వాటిలో ఫ్లషింగ్ చేసి అవసరమైన మరమ్మతులు చేప ట్టారు.ఈ చర్యల వల్ల గ్రామంలో నీటి స మస్య గణనీయంగా తగ్గుతుందని గ్రామ ప్రజలు ఆనందంను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని తమ సహకారం అందించారు.గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని సర్పంచ్ ఈ సందర్భంగా తెలి పారు.గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి వనరులను మెరుగుపరచడం తమ ప్రాధాన్యత అని నాయకులు పేర్కొ న్నారు.





## ఈనెల 23న రామప్ప దేవాలయం హుండీ లెక్కింపు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

ఈనెల 23 సోమవారం రోజున పాలంపేట గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి రామప్ప దేవస్థానం హుండీలు లెక్కింపు జరుగుతుందని దేవాలయం కార్య నిర్వహణాధికారి ఇమ్మడి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మేడారం మరియు మహాశివరాత్రి ల జాతర సందర్భంగా వచ్చిన హుండీల ఆదాయాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు లెక్కింపు జరుగుతుందని సంబంధిత శాఖ అధికారులు హుండీల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాలని ఈవో భాస్కర్ కోరారు.

## రెండు ఉమ్మడి జిల్లా స్థాయి టోర్నమెంట్ విజేత పాండురంగపురం

**- యువత క్రీడాల్లో ముందుండాలి అండగా**

**నేనుంటా: యువనేత కుంజా సూర్య**

మంగపేట మార్చి21, ప్రభాతవార్త:

మంగపేట మండలం లోని చుంచుపల్లి గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు, శనివారం చుంచుపల్లి గ్రామంలో గత 5రోజుల నుండి హోరహోరి గా సాగుతున్న ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లాల స్థాయి టోర్నమెంట్ కు ఆర్గనైజేషన్ కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గేమ్స్ కు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ నియోజకవర్గ యువనాయకుడు కుంజా సూర్య ఆశీస్సులతో మొదటి, రెండవ బహుమతి లతో యువత ను ప్రోత్సాహంతో టోర్నమెంట్ ప్రారంభించగా నేటితో తుది దశకు చేరగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో పాండురంగపురం, చింతగుంట లతో జరుగగా మొదటి బహుమతి పాండురంగపురం రెండవ బహుమతి చింతగుంట మూడవ బహుమతి అమవరం నాల్గవ బహుమతి చుంచుపల్లి గ్రామలు గెలుచుకోగా బహుమతిలకు యువనాయకుడు కుంజా సూర్య ఇవ్వగా ట్రోఫీలతో పాటుగా నగదును అందించిన రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీను యాదవ్ ఈ కార్యక్రమంలోజిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివారావు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, ప్రధాన కార్యదర్శి బడిశా ఆదినారాయణ,కబ్బాక లక్ష్మన్ మద్దెల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ ప్రార్థనలు

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు శనివారం ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వెంకటాపురం మండలానికి చెందిన ముస్లిం సోదరులు వెంకటాపురం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ గోదాం ఆవరణలో ఉదయం సమిష్టిగా ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చి రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఇమామ్ సాబ్ మహమ్మద్ రహమాన్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించగా, అనంతరం పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల దృష్ట్యా వెంకటాపురం పోలీస్ అదనపు ఎస్సై ఎం.సాయి కృష్ణ, ఏఎస్ఐ బి.పురుషోత్తం ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ పండుగ సందర్భంగా ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈదుల్ ఫితర్ వేడుకలను సమన్వయంతో, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ముస్లిం సంఘ పెద్దలు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘ పెద్దలు ఎండి షబీర్, సయ్యద్ హుస్సేన్, షేక్ సన్నీ ,సిద్ధిక్, హమీద్ ,ఖాదర్ ,వలి హైదర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**– నమాజ్‌లో పాల్గొన్న మల్లంపల్లి ఉపసర్పంచ్ అంకం సురేష్**

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** మల్లంపల్లి మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లంపల్లి ఉపసర్పంచ్ అంకం సురేష్ శనివారం ముస్లిం సోదరులతో కలిసి నమాజ్‌లో పాల్గొన్నారు.అనంతరం ఆయన ముస్లిం సోదరులకు హృదయపూర్వకంగా ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ శాంతి, ప్రేమ, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. నెల రోజుల పాటు ఆచరించే ఉపవాస దీక్షలు క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా, పేదలకు చేసే దానధర్మాలు సమాజంలో సామాజిక సమానత్వాన్ని బలపరుస్తాయని అన్నారు. వారితోపాటు యువజన నాయకుడు మొర్రి రాజు యాదవ్, మైనారిటీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# సంస్థ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు అత్యవసరం

**- కొత్త బొగ్గు గనులను వేలంపాట ద్వారా సాధించాలి**

**- నూతన సీఎండీని కలిసిన బిఎంఎస్ నాయకులు...**

**కొత్తగూడెం, మార్చి 21 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సింగరేణి బిఎంఎస్ అభిప్రాయపడింది. జాతీయ బిఎంఎస్ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ని హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో కలుసుకుని పలు ముఖ్య అంశాలపై చర్చించారు. సింగరేణి సంస్థ అభివృద్ధి దృష్ట్యా కొత్త బొగ్గు గనులను వేలంపాట ద్వారా సాధించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు అయిన ట్రాన్స్కో, జెన్కో నుండి సింగరేణికి రావలసిన 50వేల కోట్ల బకాయిలను తక్షణమే వసూలు చేయాలన్నారు. సింగరేణి కార్మిక సంఘాల మెంబర్షిప్ వసూళ్లను కోల్ ఇండియా నమూనాలో అమలు చేయడానికి యాజమాన్యం సహకరించాలని చర్చించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... సింగరేణి సంస్థ సమగ్ర అభివృద్ధి , కార్మికుల భవిష్యత్తు భద్రత దృష్ట్యా కొత్త బొగ్గు గనులను వేలంపాట ద్వారా పొందడం అత్యంత అవసరమని తెలిపారు. అలా చేస్తే సంస్థ ఆర్థికంగా బలపడటంతో పాటు కార్మికులకు భవిష్యత్ భద్రత కలుగుతుందని పేర్కొన్నారు. దీనికి స్పందించిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఈ విషయంలో బిఎంఎస్



సహకారం కూడా అవసరమని కోరగా, లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కో నుండి సుమారు రూ. 50,000 కోట్ల బకాయిలను వెంటనే వసూలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై చైర్మన్ స్పందిస్తూ, బడ్జెట్ అనంతరం ఈ బకాయిల చెల్లింపుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. సింగరేణిలో కార్మిక సంఘాల సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థలో అధిక రాజకీయ జోక్యం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంటూ, కోల్ ఇండియా నమూనాలో చెక్ ఆఫ్ సిస్టమ్ ద్వారా మెంబర్షిప్ సబ్స్క్రిప్షన్ వసూలు చేయడానికి యాజమాన్యం సహకరించాలని కోరారు. దీనిపై చైర్మన్ డైరెక్టర్ (పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్)తో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పి. మాధవ నాయక్ (ఏబికేఎంఎస్ కార్యదర్శి), మంద రమాకాంత్ (పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి), యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టిఎస్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పంట నష్టం పరిశీలించిన అధికారులు...



**కొత్తగూడెం, మార్చి 21 ప్రభాతవార్త:**

జిల్లాలోనిన్న కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వాన కారణంగా జరిగిన పంట నష్టాన్ని శనివారం వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాల్వంచ మండలం పాయకారి యానం బైలు, రాజాపురం గ్రామాల్లో మక్కజొన్న పంటను సందర్శించి నష్టం స్థాయిని అంచనా వేశారు. ప్రాథమికంగా 7 గ్రామాల్లో 190 మంది రైతులకు చెందిన సుమారు 265 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు.

## మొక్కల సంరక్షకుడు వెంకన్నకు పూర్వ కలెక్టర్ నుంచి సహాయం

**పాల్వంచ టౌన్, మార్చి 21 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మండలం పరిధిలోని శ్రీనివాస గుట్ట వద్ద వృక్షారోపణకు విశేషంగా కృషి చేస్తున్న పిట్టల వెంకన్నకి పూర్వ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బదిలీపై వెళ్లే సందర్భంలో తమ సొంత నిధుల నుంచి రూ.10,000 ఆర్థిక సహాయం అందించగా, ఆ మొత్తాన్ని శుక్రవారం పిట్టల వెంకన్న అందజేశారు. పాండురంగపురం గ్రామానికి చెందిన పిట్టల వెంకన్న పాల్వంచలోని శ్రీనివాస గుట్టపై భక్తులకు సేవగా అనేక వృక్షాలను నాటి సంరక్షి స్తున్నారు. గుట్టకు వచ్చే భక్తులకు మొక్కలు అందించేందుకు నర్సరీ ఏర్పాటు చేయాలని ఆయన సంకల్పించారు. ఈ నర్సరీ ఏర్పాటుకు అవసరమైన మొక్కల కొనుగోలు, పెంపకం, తోటపని పరికరాలు మరియు కొమ్మల ద్వారా పెంచే మొక్కలు కోసం ప్రోత్సాహకంగా ఈ సహాయం అందించబడింది. ఈ సందర్భంగా



భక్త సమాజ మండలి అధ్యక్షులు ఊకె భద్రయ్య, ఆరుట్ల లక్ష్మణాచారి సేవా ట్రస్టు సెక్రటరీ, భక్త సమాజ మండలి సహాయ కోశాధికారి ధనకోటి వెంకటేష్ ఆ మొత్తాన్ని పిట్టల వెంకన్నకి అందజేశారు. ఈ సహాయంతో శ్రీనివాస గుట్ట వద్ద నర్సరీ ఏర్పాటు చేసి భక్తులకు మొక్కలు అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు.

## కళలను, కళాకారులను ప్రోత్సహించడం సామాజిక బాధ్యత

**- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ, మార్చి 21 ప్రభాతవార్త:**



కళలను, కళాకారులకు అండగా ఉంటూ, కళామాతల్లిని ప్రోత్సహించడం సామాజిక బాధ్యత అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ కళా పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక అంబెడ్కర్ సెంటర్ లోని వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉగాది సంబురాలు 2026 రెండవ రోజు శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో కొత్వాల గౌరవ అతిథిగా పాల్గొని



ప్రసంగిస్తూ కళాకారులను ప్రోత్సహించే విధంగానే దివంగత కళాకారుడు, ఉద్యమకారుడు గద్దర్ పేరు మీద తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి, ఇటీవల పంపిణి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళాకారులను ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని కొత్వాల అన్నారు. గత 23 సంవత్సరాలుగా ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా గోల్డెన్ స్టార్ వర్ల్ రికార్డు తెలంగాణా చీఫ్ కోఆర్డినేటర్ పంజా మాలతీ నాయుడు, ప్రముఖ పౌరాణిక నాటక నటులు, నంది అవార్డు గ్రహీత పాకలపాటి రోశయ్య చౌదరి, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబులతో పాటు కొత్వాలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు, మంతపురి రాజు గౌడ్, వేముల కొండలరావు, డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు, డాక్టర్ నామ బుచ్చయ్య, గి లింగమూర్తి, 45 వ కార్పొరేటర్ దంతేబోయిన నరేష్, చిన్న పండు, చల్లగుండ్ల వీరభద్రం, కట్టి శ్రీను, సాగర్, తదితరులు పాల్గొన్నారు.




## పంట నష్టంపై క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలి

**- అప్పులు చేసిన రైతులకు అండగా ప్రభుత్వం నిలబడాలి**

**- అసెంబ్లీ సమావేశాల్లో రైతు సమస్యను ప్రస్తావిస్తాను**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, మార్చి 21 ప్రభాతవార్త:**



వడగండ్ల వాన, ఈదురుగాలులకు దెబ్బతిన్న మొక్కజొన్న పంట నష్టానికి రైతులకు తక్షణమే పరిహారం అందేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల్లో ప్రకృతి వైపరీత్యం వల్ల మొక్కజొన్న పంటకు జరిగిన భారీ నష్టంపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడగండ్ల వానకు, భారీ ఈదురు గాలులకు మండలంలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, దీంతో రైతులు ఆర్థికంగా భారీగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి, అప్పులు చేసి సాగు చేసిన పంటలు చేతికొచ్చే సమయంలో నాశనం కావడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి, పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం సమగ్ర నివేదికను రూపొందించి ప్రభుత్వానికి వెంటనే పంపాలని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న ఈ తీవ్రమైన సమస్యను ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో స్వయంగా ప్రస్తావిస్తానని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందేలా తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అన్నదాతలు అధైర్యపడవద్దని, అండగా ఉంటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పంట నష్టపరిహారం చెల్లించాలి, రైతాంగాన్ని ఆదుకోవాలి: ముత్యాల విశ్వనాథం

**పాల్వంచ టౌన్, మర్చి 21, ప్రభాత వార్త:**



అకాల వర్షాలు, వడగండ్ల వానల కారణంగా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. శనివారం పాల్వంచ మండలం కోడిపుంజుల వాగు పూసలు తండా గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షంతో నాశనమైన మొక్కజొన్న పంటలను పార్టీ, రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పంట చేతికొచ్చే దశలో అకాల వర్షాలు రావడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. పాల్వంచ మండలంలోని ఉల్వనూరు, రేగులగూడెం, చంద్రాలగూడెం, బంజారా, మల్లారం, కోడిపుంజుల వాగు, పేట చెరువు తదితర గ్రామాల్లో సుమారు 160 ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా నష్టపోయిందన్నారు. అలాగే ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని ఉమ్మడి రేగళ్ల పంచాయతీలో కూడా పంటలు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. కష్టపడి సాగు చేసిన పంట నష్టపోవడంతో రైతులు అప్పుల ఊబిలో పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించి ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలని సూచించారు. లేకపోతే రైతులు మరింత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వైయస్ గిరి, మండల అధ్యక్షుడు కొంగర అప్పారావు, నాయకులు అజ్మీరా శ్రీనివాస్, ఆంగోత్ బాలాజీ, జాటోత్ రమేష్, లక్ష్మణ్, గుగులోతు మోహన్, ఆంగోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు

**- భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకున్న ముస్లింలు**

బోనకల్, ప్రభాతవార్త: మండలంలోని అన్ని గ్రామాల, ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రార్థనలు నిర్వహించి, మసీదుల్లో ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు.పండుగ సందర్భంగా ఇళ్లలో ప్రత్యేక వంటకాలు సిద్ధం చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు ప్రముఖులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.






# అధికారుల కనుసనుల్లో చెరువు షికం కబ్జా..!

**- పట్టపగలే జెసిపితో చెరువు కట్ట ధ్వంసం**

**- జాతీయ రహదారినీ ఆనుకొని పనులు జరుగుతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు**

**- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు...**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలోని ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది రాను రాను చెరువు శిఖలలాతో పాటు చెరువు కట్టలను సైతం కబ్జా చేసే స్థాయికి ....ఎదిగిఅధికారుల అండదండలతో పట్టపగలే జెసిబిల సాయంతో చెరువు కట్టను తవ్వి కబ్జా చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది.

**- వివరాల్లోనికి వెళ్తే...**

చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామపంచాయతీలో ఉన్న రావి కొయ్య చెరువును గత 20 సంవత్సరాల క్రితం సుమారు ....40, నుండి 50 లక్షల నిధులతో అప్పటి తెలుగుదేశ ప్రభుత్వం రైతులతో పాటు మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉంటుందని అందుబాటులోనికి తెచ్చింది కొన్ని సంవత్సరాలుగా అధికారులు పట్టించుకోకపోవడంతో చెరువు కట్టకు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమితో పాటు చెరువు శిఖంను అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కబ్జా చేసినట్లు తెలుస్తుంది. రాను రాను చెరువు కట్టపై కన్ను పడి ఇరిగేషన్ అధికారుల అండదండలతో గత కొద్దిరోజుల క్రితం జెసిబి సాయంతో పట్టపగలే చెరువు కట్టను ధ్వంసం చేసి నాలుగు మీటర్ల వెడల్పుతో వందల మీటర్ల పొడవున చెరువు కట్ట మొత్తం ధ్వంసం చేసి ఆక్రమించుకున్నట్లు పలువురు రైతులు తెలిపారు. అడ్డుగా ఉన్న తూమును సైతం ధ్వంసం చేసి అదేవిధంగా కాలవను కలుపుకొని సుమారు రెండు ఎకరాలకు పైగా భూమిని ఆక్రమించుకున్నట్లు ఆయకట్ట రైతులు పలువురు ఆరోపిస్తున్నారు ఇంత జరుగుతున్నా సంబంధిత ఇరిగేషన్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పై ఆయ కట్టు రైతులు అధికారులపై పలు విమర్శలు చేస్తున్నారు .అధికారుల అండదండలులేకపోతే పట్టపగలే జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న చెరువు కట్టను జెసిబి తో ధ్వంసం చేసి కబ్జా చేసిన తీరును చూస్తే అధికారులకు అందవలసిన ముడుపులు ముందుగానే ముట్టాయని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కబ్జా కోరల్లో చిక్కుకొని ఉన్న రావి కొయ్య చెరువును కాపాడాలని తిప్పనపల్లి గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుచున్నారు అదేవిధంగా కబ్జాదారుడికి సహకరించిన సంబంధిత అధికారులపై కూడా శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు.

**- ఇరిగేషన్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు...**



**- మత్స్యకారుడు దుంప అర్జున్**

చెరువు శిఖం తో పాటు చెరువు కట్టను సైతం కబ్జా చేస్తున్నారు అంటూ ఇరిగేషన్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని మత్స్యకారుడు అర్జున్ తెలిపాడు. చెరువు కట్టను సగానికి పైగా జెసిపి తో ధ్వంసం చేసినారు.

**- చెరువు కట్టను కబ్జా చేశారు..**

**- ధరావత్ రామారావు గ్రామ సర్పంచ్**



తిప్పనపల్లి గ్రామంలో ఉన్న రావి కొయ్య చెరువు తో సుమారు 50. నుండి 60 ఎకరాలు కు పైగా సాగు కి ఉపయోగ పడిన చెరువును అధికారులు పట్టించుకోకపోవడంతో మా గ్రామానికి చెందిన కొందరు చెరువు శిఖం భూములపై కన్ను పడి అధికారుల అండదండల తో చెరువు షిఖము తో పాటు చెరువు కట్టనే పట్టపగలే జెసిబి తో కట్టను సకానికి పైగా తొలగించి సుమారు రెండు




ఎకరాలకు పైగా కబ్జా చేశారు కాపాడవలసిన వారి కనుసన్నల్లోనే జరగటం బాధాకరం ప్రభుత్వం ప్రతి రైతుకు నీరు అందించే లక్ష్యంగా గ్రామాలలో ఉన్న చెరువులోనికి గోదారినీలతో నింపే అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు తో యుద్ధ ప్రతిపాదికంగా పనులు చేపడుతుంటే కొందరు అవినీతి అధికారుల తీరుతో చెరువు కట్టనే కాకుండా తూమును సైతం ధ్వంసం చేస్తూ కబ్జా దారులకు అధికరులు సహకారం నిండుగానే ఉండటంతోనే ఫోన్ చేసిన ఇరిగేషన్ అధికారులు స్పందించడం లేదని తెలిపారు.

**- కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలి**

**- ఆయకట్టు రైతు మచ్చ కుమార్**



ఈ చెరువు కిందే మాకు భూమి ఉన్నది చెరువును కబ్జా చేస్తే నీరు ఎలా వస్తాయి చెరువు శిఖం భూమితో పాటు చెరువు కట్టనే కబ్జా చేయటం దారుణం ప్రజలకు ఉపయోగపడే చెరువు కట్టను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అలానే ఆక్రమించకున్న భూమిని ప్రభుత్వం వెంటనే స్వాదిన పరచుకోవాలని తెలిపారు అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.



**- కబ్జా కోరల్లో ఉన్న చెరువు కట్టను కాపాడాలి..**

**- రైతు కోటయ్య**

అధికారులు స్పందించి కబ్జా కోరల్లో ఉన్న చెరువుని కాపాడి రైతులకు నీరందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

**- మన భూములు సస్యశ్యామలం కావాలంటే చెరువుని కాపాడాలి**

**- రైతు సత్యనారాయణ**

రాయి కొయ్య చెరువు కాపాడుకుంటే దాని కింద ఉన్న రైతుల భూములన్ని సస్యశ్యామలంగా మారి పంటలు పండించుకోవచ్చు అన్నారు అప్పట్లో ఈ చెరువు ఉపయోగపడకపోయినా మరికొద్ది రోజుల్లో చెరువుల్లో నీళ్ల నింపి రైతులకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న పనులు త్వరలోనే పూర్తయి అందుబాటులోకి రానుంది ఇలాంటి సమయంలో ఆసరాగా ఉంటది అనుకున్న రావి కొయ్య చెరువు ఆక్రమణకు గురికావడం బాధాకరం అధికారులు స్పందించి కాపాడాలి.



ఇదే విషయంపై ఇరిగేషన్ అధికారులను వివరణ కోరే అందుకు ప్రభాతవార్త సంప్రదించగా అధికారులు స్పందించలేదు.

## నేడు ఖమ్మం కు రానున్న డిప్యూటీ సీఎం

మధిర మార్చి 21 ప్రభాతవార్త :



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం పట్టణంలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు ఖమ్మం కు చేరుకొనున్న ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన పలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొననున్నారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు. ఈ మేరకు ప్రజా భవన్ కార్యాలయ వర్గాలు సమాచారం వెల్లడించాయి.

## మండల వ్యాప్తంగా ఘనంగా ఈద్‌ఉల్‌ఫితర్ వేడుకలు

**- రంజాన్ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు**

చంద్రుగొండ ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా ఈద్‌ఉల్‌ఫితర్ (రంజాన్) వేడుకలు శనివారం అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. పవిత్ర రంజాన్ మాసం ముగింపును సూచిస్తూ, ముస్లిం సోదరులు ఈద్గాలు వద్ద ప్రత్యేక సామూహిక ప్రార్థనలు (నమాజ్) చేశారు. చంద్రుగొండ మండల కేంద్రంలోని ఇంద్రానగర్ వద్ద ఉన్న ఈద్గా వద్ద, తిప్పనపల్లి, మహమ్మద్ నగర్, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి, ఈద్గాలకు తరలివచ్చి, శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ సందర్భంగా ఇళ్లలో ప్రత్యేక వంటకాలైన షీర్ కుర్మా, (సేమియా), బిర్యానీలను తయారు చేసి బంధుమిత్రులకు, ఇతర మతస్తులకు పంచిపెట్టారు. ఈద్గాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. రంజాన్ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రార్థన స్థలాల వద్దకు వెళ్లి ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పవిత్ర మాసంలో నెల రోజుల పాటు ఆచరించిన ఉపవాస దీక్షలకు ఈద్‌ఉల్‌ఫితర్ ప్రత్యేక ప్రార్థనలతో ముగింపు పలికారు.



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కోనేరు..

**కొత్తగూడెం, మార్చి 21 ప్రభాతవార్త:**
రంజాన్ పండుగ సందర్భంగా కొత్తగూడెం శేషగిరి నగర్ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక నమాజ్ లో కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కుల మతాలకు అతీతంగా, మానవత్వమే పరమార్థంగా జరుపుకునే పవిత్ర పండుగ రంజాన్ అని అన్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి, క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపడం గొప్ప విషయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన దేశంలో అన్ని మతాల వారు సోదరభావంతో కలిసి ఉండాలని కోరారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# మళ్లీ రంజాన్ మాసం వచ్చేవరకు దైవభీతితో గడపాలి...

**- అప్పడే ఈ రంజాన్ ఉపవాసాల లక్ష్యం నెరవేరుతుంది**

**- జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షుడు జహంగీర్ షరీఫ్**



**కొత్తగూడెం టౌన్, మార్చి 21 ప్రభాతవార్త:**
ఈ గడిచిన రంజాన్ మాసంలో ఉపవాసాల ద్వారా దైవ భీతితో గడిపినట్లుగానే మళ్లీ రంజాన్ మాసం వచ్చేవరకు దైవభీతితో గడిపినపుడే ఈ రంజాన్ ఉపవాసాల లక్ష ్యం నెరవేరుతుంది అని జమాతే ఇస్లామీ హింద్ కొత్తగూడెం అధ్యక్షుడు జహంగీర్ షరీఫ్ అన్నారు. శనివారం ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ ఈదుల్ ఫితర్ నమాజ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో నిష్టతో పవిత్రంగా 30 రోజులు ఉపవాసాలు, నమాజులు ఆచరించిన ప్రతి ఒక్కరు రాబోయే 11 నెలల కొరకు దైవం కల్పించిన శిక్షణగా భావించి అదే దైవ మార్గంలో నడవాలని సూచించారు.



ఈ మాసంలో ఆకలి దప్పుల బాధను ఎలాగైతే అనుభవించామో ఏడాది పొడవునా పేదవారి ఆకలిని అలాగే గుర్తెరిగి అవసరార్థులకు ఆహార పానీయాలు సమకూర్చాలని అదేవిధంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదసాధలకు మందులు, అనారోగ్యసమస్యల చికిత్సకు అవసరమైన ఏర్పాటు కల్పించాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఐదు పూటలా నమాజును క్రమం తప్పకుండా ఆచరించారు, మిగతా 11 నెలలు కూడా అదే విధంగా ఆచరించాలని కోరారు. రంజాన్ మాసం మనకు కల్పించినటువంటి దైవభీతి పరోపకారం పేద సాధన హక్కుల పట్ల మన యొక్క బాధ్యతని తెలిపినదో మనం క్రమం తప్పకుండా వారి హక్కులకి భరోసా కల్పించాలని అప్పుడే దైవం మనకు మన అంతిమ లక్ష ్యమైన స్వర్గానికి అర్హతను ప్రసాదిస్తాడని అన్నారు. ముఖ్యంగా దేశానికి వెన్నెముక అయినటువంటి యువత అనవసర కాలయాపన కాకుండా సోమరుతనం వదిలి ఆదర్శవంతమైన జీవితానికి బాటలు వేయాలని సోషల్ మీడియా ప్రభావాన్ని తగ్గించుకోవాలని హితువు పలికారు. యువకులు నిత్యం చైతన్యంగా ఉండాలని అందుకు నీ శ్రమే ఆయుధమని అదే నీ విజయానికి రాజ మార్గం గా మారుతుంది అన్నారు. ఈరోజు ఈద్గా మైదానంలో జరుగుతున్నటువంటి ఈదుల్ ఫితర్ పండగ కేవలం ఒక వేడుకగా కాకుండా ఒక మానవత సందేశం కావాలని, మన హృదయాలను శుద్ధి చేసుకోవడానికి, మన సంబంధాలను బలపరుచుకోవడానికి, మన సమాజాన్ని మరింత న్యాయబద్ధంగా, దయా హృదయంతో కూడినదిగా మార్చడానికి వేదికగా మారాలని అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మన సమాజ నిర్మాణానికి మన దేశ భవిష్యత్తుకి కంగ్రాణబద్ధులై ఉండాలని కోరారు. జమాఅతె ఇస్లామి హింద్ కొత్తగూడెం సౌత్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా పేదసాదాలకు అవసరమైన పండుగ సామాగ్రి, నూతన వస్త్రాలు అందచేయడం





## రంజాన్ పర్వదినం క్రమశిక్షణ, సోదరభావానికి ప్రతీక

**- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, మార్చి 21 ప్రభాతవార్త:**
భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ సంస్కృతికి అసలైన నిదర్శనం అని, రంజాన్ పర్వదినం క్రమశిక్షణ, సోదరభావానికి ప్రతీక నిలుస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం నియోజవర్గ వ్యాప్తంగా ఈద్గాల వద్ద జరిగిన ప్రత్యేక నమాజ్ లో ఆనయ పాల్గొని మాట్లాడారు... సమాజంలో శాంతియుత సహజీవనం వెల్లివిరియాలని, ఉపవాస దీక్షలు మనిషిలో ఆధ్యాత్మిక పరివర్తనను కలిగిస్తాయన్నారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు దానధర్మాలు మార్గదర్శకం అని, నియోజకవర్గంలోని మసీదులు, ఈద్గాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని చెప్పారు. ముస్లిం సోదరుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రార్థనా మందిరాల మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కేటాయింపులు, ఖబ్రస్తాన్ల రక్షణ, అభివృద్ధి పనులు వేగవంతం చేస్తాం అని హామీ ఇచ్చారు. పండుగలు మనుషుల మధ్య ప్రేమను, ఐక్యతను పంచుతాయని, గంగాజమునా తెహజీబ్ సంస్కృతిని కాపాడుకుందామని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షి ంచారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాలు, మసీదులను సందర్శించి ముస్లిం కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

## అకాల వర్షం... మొక్కజొన్న పంట తీవ్ర నష్టం...

**- పడిపోయిన మొక్కజొన్న పంట**

**- రైతులని ఆదుకోవాలని "రైతు సంఘం" డిమాండ్**

**లక్ష్మీ ్మదేవిపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:**
మండలంలోని ఉమ్మడి రేగళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో నిన్న కురిసిన అకాల వర్షం కారణంగా రైతుల మొక్కజొన్న పంట తీవ్రంగా దెబ్బతిన్నది. ఇప్పటికే పంటపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఈ ప్రకృతి విపత్తు పెద్ద దెబ్బగా మారింది. పలు ఎకరాల్లో పంట నేలమట్టమై, రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా రైతు సంఘం నాయకుడు వాంకుడోత్ కొబల్ కొంతమంది ప్రభావిత రైతులతో కలిసి పంట నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి కనీసం రూ.50,000 నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాన్ని గుర్తించి, ఆలస్యం చేయకుండా అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి, నిజమైన నష్టాన్ని అంచనా వేసి తక్షణ సహాయం అందించాలని ఆయన కోరారు. లేకపోతే రైతులు మరింత ఆర్థికంగా కష్టాల్లో పడే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం స్పందించకపోతే మరింత పెద్ద స్థాయిలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## విద్యా రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

**- బడ్జెట్‌లో విద్యకు మొండి చేయి**

**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దగ్ధం**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 21 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించక పోవదాన్ని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ... అసెంబ్లీలో ప్రకటించిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 8.22 శాతం మాత్రమే కేటాయించడం ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఆ హామీని నిలబెట్టుకోలేక పోయిందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్‌షిప్స్ ఉండగా, వాటి పరిష్కారానికి సరిపడా నిధులు కేటాయించకపోవడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని పేర్కొన్నారు. కొన్ని విశ్వవిద్యాలయాలకు భారీ నిధులు కేటాయిస్తూ, మిగతా విశ్వవిద్యాలయాలను నిరక్ష ్యం చేయడం సరైంది కాదన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా పాఠశాలలు, డిగ్రీ కళాశాలలు వంటి కీలక విద్యాసంస్థలకు తగిన నిధులు లేకపోవడం ఆందోళనకరమని తెలిపారు. విద్యాభివృద్ధి కోసం కాకుండా, విద్యా రంగాన్ని మరింత దెబ్బతీసే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఆయన విమర్శించారు. విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించి, పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, నాయకులు కళ్యాణ్, మహేష్, నవీన్, ప్రణయ్, దిలీప్, రాజు, సందీప్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఏరియా జీఎం

**రుద్రంపూర్, మార్చి 21 ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు రుద్రంపూర్‌లోని ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించి, సంప్రదాయ పద్ధతిలో ఆతిథ్యాన్ని అందజేశారు. రంజాన్ పర్వదినం యొక్క ప్రాముఖ్యత, సోదరభావం, సామరస్యత మరియు సేవా భావం వంటి విలువలను పరస్పరం చర్చించుకున్నారు. ఈ పర్వదినం సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని జీఎం పేర్కొన్నారు. జీఎం తో పాటు ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, స్థానిక ప్రముఖులు, సంఘ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా అభయ వెంకటేశ్వరుని కళ్యాణం

- చందన అలంకరణ రూపంతో దర్శనం
- కళ్యాణంలో పాల్గొన్న విశేష ప్రజానీకం
- మేళతాలలతో కోలాటల నడుమ గ్రామోత్సవం

**ఖమ్మం అర్బన్, మార్చి21(ప్రభాతవార్త):**

ఖమ్మం కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ యూ పి హెచ్ కాలనీ లో వెలసియున్న శ్రీ స్వయంబు అభయ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ అధ్యర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తోలుత ఆలయ పూజారులు స్వామివారిని చందానంతో అలంకరించారు. స్వామి వారిని దర్శించుకున్న దేవస్థానంలో భక్తుల గోవిందా గోవిందా అను నామ స్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగింది. అనంతరం స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా సాగింది. ఆలయ పూజారులు అంధిచిన తీర్ద ప్రసాధలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం కల్యాణ



మహోత్సవం అనంతరం స్వామి వారిని నగర పుర వీధుల్లో విద్యుత్ కాంతుల నడుమ మేళతాలలతో భక్తుల కోలాటాలతో ఉత్సాహభరితంగా గ్రామోత్సవం నిర్వహించారు. కళ్యాణం అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాదా వితరణ లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లిక అంజయ్య, ప్రధాన కార్యదర్శి బెల్లి కొండలరావు, కోశాధికారి పల్లపు సత్యం, గౌరవ అధ్యక్షులు బొల్లి కొమరయ్య, గౌరవ సలహాదారులు పల్లె బోయిన చంద్రం, స్థానిక



కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, మేకల వీరన్న ఉపాధ్యక్షులు బందు వెంకటేశ్వర్లు, అల్లిక వీరబాబు గుగ్గులోతు మణికంఠ, రాచకొండ వెంకటేశ్వరరావు, సహకార దర్శి గుగులోతు విజయ, సంఘటన కార్యదర్శి పురం తిరుపతయ్య, ప్రచార కార్యదర్శి ఐతన బోయిన, బానోతు మల్సూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**ప్రభాతవార్త కల్చరల్ మార్చి 21:**

నెల రోజులు నుండి కఠినమైన ఉప వాసాలతో ఉండి పిల్లలు, పెద్దలు శనివారం నాడు పవిత్రమైన రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను భక్తి శ్రద్ధలతోటి ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం నగరంలోని ప్రముఖంగా గొల్లగూడెం, గాంధీ చౌక్ ఈద్గాలలో సుమారు 15 వేలు ఉండి 20, వేలు మంది ప్రార్థనలు చేసి, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రంజాన్ అంటేనే దానగుణం, సోదర భావంతో కలిగి



ఉండే పవిత్ర మాసం అని ముస్లిం సోదరులు నమ్మకం. ఆకలి, దైవచింతన మరియు క్రమశిక్షణ, పిత్ర దానం, త్యాగం భావాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పవిత్ర పండుగ దినం




రంజాన్ గా ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు సంతోషంగా జరుపు కొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు: పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

నేరాల నియంత్రణలో భాగంగా అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఏటియం సెంటర్లు, బ్యాంకుల పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి వేళలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను, వాహనాలను తనిఖీ చేశారు. అదేవిదంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా ఇసుక, గంజాయి , రేషన్ బియ్యం వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ నిబంధనలు



ఉల్లంఘించిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. అదేవిధంగా మద్యం మత్తులో వాహనాలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథంలో డ్రంక్ అండ్ తనిఖీలు ముమ్మరం చేశారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు




చేశారు. దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు గాని, వాహనాలు గాని తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం

**- మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 21:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకుతీవ్ర అన్యాయం చేసిందని మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్ లు అన్నారు. శనివారం వారు మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. బీసీలపై ప్రభుత్వం చూపుతున్న నిరక్ష్యాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా ఘోరంగా మోసం చేసిందన్నారు. మొత్తం బడ్జెట్‌లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే కేటాయించడం స్పష్టమైన ద్రోహమని వారు అన్నారు. ప్రతి సంవత్సరం రూ.20,000 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చి, మూడు బడ్జెట్లలో కలిపి కేవలం రూ.33,116 కోట్లు మాత్రమే కేటాయించడం ద్వారా బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసిందని గుర్తుచేస్తూ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను చిన్న చూపు చూస్తూ వారి కుల వృత్తులను పూర్తిగా నిరక్ష్యం చేస్తోందని విమర్శించారు. బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న ఈ వివక్షను



మణుగూరు మండల బిఆర్ఎస్ బీసీ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని బీసీలకు న్యాయం చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అక్కి నరసింహారావు, సీనియర్ నాయకులు ఎడ్ల శీను, ముద్దంగుల కృష్ణ, యాదిగిరి గౌడ్, మోలాన, కంబపాటి శ్రీను, సుమన్, దర్శనాల శ్రీను, తురక రామకోటి, యువజన మండల అధ్యక్షులు బోశెట్టి రవి, రంజిత్, ఆవుల శ్రీను పాల్గొన్నారు.




# సింగరేణి రైల్వే ట్రాక్ కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలి

**- సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మణుగూరు ఏరియా కార్యదర్శి ఆదేర్ల సురేందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి21:**



మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి రైల్వే ట్రాక్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మణుగూరు ఏరియా కార్యదర్శి ఆదేర్ల సురేందర్ డిమాండ్ చేశారు. ఆయన శనివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టు నెట్టుకోస్తుంటే కాంట్రాక్టు కార్మికులు పండుగ వేళ పస్తులు ఉండాల్సి వస్తుందన్నారు. ఇంతవరకు జీతాలు చెల్లించకపోవడం కాంట్రాక్టర్ నిరక్ష్యానికి నిదర్శనమని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వీరితోపాటు ట్రాక్టర్ పై పని చేస్తున్న కాంట్రాక్టర్ కార్మికుల వేతనాలు చెల్లించడానికి సింగరేణి సివిల్ అధికారులు, యాజమాన్యం తక్షణమే స్పందించి వీరికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# దశదిన కర్మలకు హాజరైన సిపిఎం జిల్లా నాయకులు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 21:**

మల్లెల మడుగు గ్రామ పంచాయతీలోని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మ రాతి రామయ్య మాతృమూర్తి బొమ్మరాతి బిక్షమమ్మ దశ దిశ కర్మ లకు సిపిఎం జిల్లా నాయకులు హాజరై ఘనంగా నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాసరావు సిఐటి జిల్లా కార్యదర్శి బ్రహ్మాచారి రైస్ సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ మల్లెల మడుగు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గం బాల నరసయ్య, గ్రామ కార్యదర్శి దండి రాములు గొడుగు వెంకన్న, బద్ధం శంభిరెడ్డి, తూము వెంకన్న, తునికేసి సుధాకర్ రెడ్డి, ఆవుల సుధాకర్, పగడాల అశోక్ రెడ్డి, సింగం సత్యనారాయణ, జెట్టి సురేష్, బొల్లం ఐలయ్య, బొడ్డు రాములు, మంగి వెంకటరమణ, స్వర్గం వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.



# నిబద్ధతకు నిలువుటద్దం గోడిశాల రామనాథం

**- ఐదు దశాబ్దాల ప్రస్థానం కాంగ్రెస్ తోనే**

**- ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగని నైజం**

**పినపాక, ప్రభాతవార్త, మార్చి 21:**

రాజకీయాల్లో వ్యక్తులకు పదవులు రావచ్చు,రాకాపోవచ్చు అయినా తాను నమ్ముకున్న సిద్ధాంతం పట్ల అచంచలమైన విశ్వాసం,పార్టీ పట్ల రాజీలేని విధేయత ప్రదర్శించడం అందరికీ సాధ్యం కాదు.సరిగ్గా ఇదే బాటలో సాగుతూ,గత 49 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో విధేయుడుగా ఉంటూ పార్టీ జెండానే తన అజెండాగా పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం అంతరంగ ఆవిష్కరణ ఇది.1974లో కాంగ్రెస్ పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రయాణం మొదలుపెట్టి, నేడు నియోజకవర్గ స్థాయిలో పార్టీకి వెన్నముకగా నిలిచిన ఆయన తన సుదీర్ఘ రాజకీయ అనుభవాలను ప్రభాతవార్తతో పంచుకున్నారు.

**- అలుపెరుగని పోరాటం అచంచల విశ్వాసం**



రామనాథం రాజకీయ ప్రస్థానం. కాంగ్రెస్ పార్టీలో ఆయన ప్రయాణం కేవలం పదవుల కోసం సాగింది కాదు.పార్టీ అధికారంలో లేకుండా ఉండి కష్టకాలంలో ఉన్నప్పుడు,ఎన్నో ఆటుపోట్లు ఎదురైనప్పటికీ వెనకడుగు వేయకుండా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకే కట్టుబడి ఉండటమే ఆయన ప్రత్యేకత.

1974 2026 దాదాపు ఐదు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో గోడిశాల రామనాథం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు.వార్డ్ మెంబర్ తో మొదలై యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా,మండల పార్టీ అధ్యక్షుడిగా, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు.పార్టీ సంక్షోభంలో



అండగా ఉంటూ పార్టీ అధికారం కోల్పోయిన సమయాల్లోనూ,ఇతర పార్టీల నుంచి ప్రలోభాలు ఎదురైనప్పటికీ,కాంగ్రెస్ గడప దాటని నైజం ఆయనది.

**- నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం**

నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి గోడిశాల రామనాథం చేసిన కృషి అనిర్వచనీయం.మాజీ మంత్రులు,సీనియర్ నేతల వెన్నంటి ఉంటూ వారి సలహాలు సహకారంతో ప్రతి ఎన్నికలోనూ పార్టీ అభ్యర్థుల విజయానికి అహర్నిశలు శ్రమించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి "ప్రజల మనిషి"గా గుర్తింపు పొందారు.

**- త్యాగానికి దక్కని ప్రతిఫలం?**

పార్టీకి విధేయుడుగా ఉంటూ తనకు ఇచ్చిన బాధ్యతలను రాజీ లేకుండా నిర్వర్తించినప్పటికీ సుదీర్ఘ కాలం పార్టీని నమ్ముకున్నా,కొన్ని సందర్భాల్లో ఆశించిన స్థాయిలో గుర్తింపు లభించలేదనే ఆవేదన రామనాథం మనసులో మిగిలిపోయింది.71 ఏళ్ల వయస్సులోనూ, అదే ఉత్సాహంతో పార్టీ గెలుపు కోసం పని చేస్తున్న ఆయన,తన కష్టానికి తగిన గుర్తింపు లభిస్తుందని



ఆశిస్తున్నారు. ముఖ్యంగా రాబోయే రోజుల్లో పార్టీ నాయకత్వం తన పార్టీ కోసం సుదీర్ఘకాలం తాను అందించిన సేవలను గుర్తించి,సముచిత గౌరవం కల్పిస్తుందని ఆయన ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు.

నేటి రాజకీయాల్లో వారసత్వాలు, ఫిరాయింపుల పర్వం కొనసాగుతున్న ఒకే పార్టీని ఐదు దశాబ్దాలుగా అంటిపెట్టుకుని ఉండటం సామాన్య విషయమేమి కాదు. పినపాక గడ్డపై కాంగ్రెస్ అస్తిత్వాన్ని కాపాడుతున్న గోడిశాల రామనాథం వంటి "నిఖార్సైన కార్యకర్తలే" ఆ పార్టీకి అసలైన బలం. మరి అధిష్టానం ఈ అచంచల విధేయతను ఎలా గౌరవిస్తుందో వేచి చూడాలి!!.

# అత్యంత భక్తిశ్రద్ధలతో ఈద్‌ఉల్‌ఫితర్ నమాజ్‌లు

**- పెద్ద ఎత్తున పాల్గొన్న ముస్లింలు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 21:**





అశ్వాపురం మండల కేంద్రంలోని మంచి కంటి నగర్ ఈద్గా ప్రాంగణంలో మరియు అమ్మగారిపల్లి ఈద్గాలో మండలంలోని ముస్లిం సోదరులందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో ఈద్‌ఉల్‌ఫితర్ నమాజులు చేశారు. ఈ సందర్భంగా మత గురువు నాసిర్ సుభాని ప్రసంగిస్తూ, గత 1400 సంవత్సరాల క్రితం రంజాన్ మాసంలో షబేఖదర్(27)వ రోజున ఖురాన్ అవతరించిన సందర్భంగా రంజాన్ మాసానికి అత్యంత ప్రాముఖ్యత మరియు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముస్లిం సోదరులు నెల రోజులపాటు కఠోరమైన ఉపవాస దీక్షను ఉదయం సహారితో ప్రారంభించి సాయంత్రం ఇఫ్తార్ వరకు కనీసం మంచినీరు త్రాగకుండా ఉపవాస దీక్షను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని,ఈ ఉపవాస దీక్ష వలన ఆకలితో ఉన్న పేదవారి ఆకలి బాధ తెలుస్తుందని తద్వారా ఆకలితో అలమటిస్తున్న పేదవారికి ఆకలి తీర్చే విధంగా దాన, ధర్మాలు చేయటానికి దోహదపడతాయని తెలిపారు.ఇందులో భాగంగా 1,24,000 మంది ప్రవక్తలలో చివరి ప్రవక్త అయిన మహమ్మద్ ప్రవక్త సూచించిన సద్ మార్గాలలో భాగంగా 5 పూటల నమాజ్, కుర్బానీ, జకాత్,ఫిత్ర, జీవితంలో ఒక్కసారి అయినా హజ్ యాత్ర చేపట్టడం అనే వారు సూచించిన మార్గాలను ప్రతి ముస్లింలు తప్పకుండా పాటించి ఇతరులతో సోదర భావంతో మెలుగుతూ, విరివిరిగా దానధర్మాలు చేస్తూ,పరమత సహనం పాటిస్తూ,తోటి వారికి సహాయ సహకారాలు అందిస్తూ, యావత్ ప్రజలందరూ సుఖసంతోషాలు తో జీవించాలని,ముస్లిం సోదరులకు ఈద్ ఉల్‌ఫితర్ (రంజాన్) శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులు అలింగనం చేసుకుంటూ,ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలియజేసుకున్నారు. అదేవిధంగా జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఈద్గాలో పండగ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జామా మసీద్ కమిటీ అధ్యక్షులు వారి కమిటీ సభ్యులు, మతగురువులు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులో బిసిలకు తీవ్ర అన్యాయం

**- ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణిస్తున్న ప్రభుత్వం**

**- బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుకోడి అమరేందర్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 21:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో బీసీ లకు తీవ్ర అన్యాయం జరిగిందని,బిసి లను పాలకులు ఓటు బ్యాంకు గా మాత్రమే చూస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ప్రభుత్వాన్ని విమర్శించారు.ఒకవైపు బిసి రిజర్వేషన్ల అంశాన్ని నీరుగార్చి 42 రాజకీయ రిజర్వేషన్ల విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ మోసం చేసి, మరోవైపు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బీసీలను తీవ్రంగామోసం చేసిందన్నారు.బడ్జెట్లో బీసీలకు కేవలం 12,511 కోట్లు మాత్రమే కేటాయించి బిసి లకు ద్రోహం చేసిందన్నారు.డిక్లరేషన్ల పేరుచెప్పి ఎన్నికలలో ప్రతి సంవత్సరం బీసీ లకు 20 వేల కోట్లు ఇస్తామని చెప్పి ,మూడు బడ్జెట్లలో కలిపి కేవలం 33,116 కోట్లుమాత్రమే కేటాయించారని,బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణిస్తున్నారన్నారు.బిసి లు రాష్ట్రానికి, వెన్నెముక అని ఎన్నికలప్పుడు ఆకాశానికి ఎత్తి తీరా అధికారంలోకి వచ్చాక బడ్జెట్ కేటాయింపుల్లోన్యాయం చేయలేదన్నారు.సంఖ్యలో ఎక్కువ,కానీ ప్రాధాన్యంలో తక్కువ ఇదే ఈనాటి బిసి ల పరిస్థితని,తక్షణమే బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.చాలావరకు బీసీ హాస్టల్స్ లో ఫుడ్ పాయిజన్ అయి కొంతమంది విద్యార్థులు చనిపోవడం వల్ల విద్యార్థులు హాస్టల్ అంటేనే భయపడే పరిస్థితికి చేరుకున్నారనీ,స్కాలర్ షిప్ లు ఆలస్యం అవుతున్న కారణంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం లో బీసీ బంధు పేరిట కుల వృత్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను చిన్న చూపు చూడడమే కాకుండా వారి కులవృత్తులకు సహాయాన్ని మాత్రం మరిచింది అని అన్నారు.తక్షణమే ప్రభుత్వం బిసి లకు బడ్జెట్ లో 50 వేల కోట్లు కేటాయించాలని,కులవృత్తులకు గత ప్రభుత్వం ఇచ్చిన బిసి బంధు పథకం కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

**- ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఈనపల్లి పవన్ సాయి**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 21:**



విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులు చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యా వ్యతిరేక ప్రభుత్వమే నని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఈనపల్లి పవన్ సాయి ఆరోపించారు.అశ్వాపురం మండలకేంద్రంలో వారు శనివారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం 8.22 నిధులు కేటాయించడంలో విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందన్నారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో విద్యారంగానికి అరకొరగా బడ్జెట్ కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం అంతర్యం ఏమిటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తాం అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం 2026 27 సంవత్సరానికి 8.22 మాత్రమే కేటాయించడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పదివేల కోట్ల రూపాయలకు పెండింగ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ల ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 4343 కోట్లు కేటాయించి చేతులు దులుపుకోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలకు సుమారు 5 వేల కోట్ల రూపాయలను కేటాయిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాల పరిస్థితి ఏంటని, బడ్జెట్లో సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల ఊసే లేదని అన్నారు. ఈ రకమైన కేటాయింపులతో రాష్ట్రంలో విద్యారంగం తిరోగమన దిశలో పయనిస్తుందన్నారు.తక్షణమే రాష్ట్రప్రభుత్వం విద్యారంగానికి 30 నిధులు కేటాయించాలని విద్యారంగానే అభివృద్ధి చేసి పేద విద్యార్థులకు భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలకు పిలుపునిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని పవన్ సాయి హెచ్చరించారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్

**- మణుగూరులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు**

**మణుగూరు ప్రభాతవార్త మార్చి 21 :**



మణుగూరు మండలంలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శనివారం అత్యంత భక్షతలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఈద్గాలు, మసీదుల వద్ద ముస్లిం సోదరులు హిందూ సోదరులు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ముస్లిం సోదరులు మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నమాజ్ నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలు, మసీదుల వద్ద మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యదేచ్ఛగా జామాయిల్ రైతులను దోచుకుంటున్న దళారులు

**- తక్కువ ధరలకు కొనుగోలు చేసి బయట మార్కెట్లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్న వైనం**

**- సంబంధిత అధికారుల పర్యవేక్షణ శూన్యం**

**టేకులపల్లి మార్చి 21, ప్రభాతవార్త :**
టేకులపల్లి మండలం లోని అమాయక గిరిజన రైతుల నుండి మధ్యవర్తులు దళారులు ఇష్టానుసారంగా నాలుగు వేల నుండి ఆరు వేల రూపాయలు లోపు తక్కువ ధరలకు కొనుగోలు చేసి పదివేల నుండి పన్నెండు రూపాయలకు బయట ప్రాంతాలకు విక్రయించి అమాయక రైతులను సొమ్ము చేసుకుంటున్న దళారులు ఈ దళారీ వ్యవస్థను పూర్తిగా సహకరిస్తున్న ఫారెస్ట్ పోలీసు శాఖ యంత్రాంగం టేకులపల్లి ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఇతర ప్రాంతాల నుండి వ్యాపారం పేరుతో బొమ్మనపల్లి ప్రాంతంలో జామాయిల్ యాడ్ ఏర్పాటు చేసి ఇక్కడ కొంతమంది మధ్యవర్తులను ఉపయోగించుకొని కోట్ల రూపాయలు రైతులను ముంచి



సొమ్ము చేసుకుంటున్న పెద్ద పెద్ద వ్యాపారస్తులు దీనిని అరికట్టే నాథుడే లేదని అభిప్రాయం సామాన్య ప్రజలలో రైతాంగంలో వ్యక్తం అవుతుంది భద్రాచలం ప్రాంతంలో ఐటిసి ప్రాంతమున్న వారు రైతులను నట్టేట ముంచేవారే వ్యాపారులకు సపోర్టు చేసి రైతులకు తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇబ్బంది గురి చేస్తున్న వారి వారికి మంచి ధర దేవుడి ఎరుగు రైతుల పెట్టుబడుల వెళ్లే పరిస్థితి కరువయ్యే వీరి వ్యాపారానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు సహకారం ఉండటంతో వీరు ఇష్టానుసారంగా రెచ్చిపోతున్నారు ఈ పరిస్థితులను పర్యవేక్షి ంచి రైతులకు న్యాయం చేయాలని పలువురు వాపోతున్నారు.

## ఘనంగా రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు

**గుండాల, మార్చి 21 ప్రభాతవార్త :**





గుండాల మండల కేంద్రంతో పాటు కాచనపల్లి, మామకన్ను, తూరుబాక గ్రామాలలో ముస్లిం సోదరులు గురువారం ఘనంగా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు కాచనపల్లి గ్రామాలలోని ఈద్గాలలో, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. నెల రోజులపాటు కటిక ఉపవాసాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఉండి శుక్రవారం నెలవంక కనిపించడంతో శనివారం ఈద్‌ఉల్‌ఫితర్ ( రంజాన్) పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు అలైబలై చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు రషీద్, సాబీర్, అబ్దుల్ నబీ, యాకూబ్, మక్బూల్, సాహెబ్, అత్తర్, మహమూద్, సుభాని, యాకూబ్, ఖదీర్, నయీమ్, పాషా, చోటు, వసీం, రోషన్, కుద్దూస్, అజ్జు,ఇస్రార్, ముజీబ్, ఖాసీం, రోషన్, షాహిద్, పప్పీ, యూసుఫ్, ఇమ్రాన్, అఫ్రోజ్, సమీర్, జావిద్, వాజిద్, అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగానికి మొండి చేయి చూపిన రాష్ట్ర బడ్జెట్

**- పిడిఎస్‌యు నేత గణేష్**

**ఇల్లందు అర్బన్,మార్చి 21, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ లో విద్యా రంగానికి కేటాయించవలసినన్ని నిధులు కేటాయించలేదని ఇది విద్యారంగానికి మొండి చేయి చూపడమేనని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా నాయకులు గణేష్ అన్నారు.ఈ రోజు శనివారం ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గణేష్ మాట్లాడుతూ 202627 సంవత్సరం బడ్జెట్ లో విద్య రంగానికి సరిపోయేన్ని నిధులు కేటాయించలేదని అన్నారు. దీనివల్ల విద్యారంగం కుంటుబడి పోతుందని, ఇప్పటివరకు టీచర్లకి హాస్టల్స్ వర్కర్స్ కి విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు మేస్చార్జీలు పెండింగ్ లోనే ఉన్నాయని సొంత బిల్డింగ్స్ కూడా లేని పాఠశాలలు ఎన్నో ఉన్నాయని అన్నారు.విద్యార్థులకు లైబ్రరీలు కూడా లేవని, ప్లే స్కూల్ లకు ఆట



వస్తువులు లేవని ఇప్పుడు కొత్తగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిధులతో "విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్" లాంటి పథకాలకు ఈ నిధులు ఎలా సరిపోతాయో ఈ ముఖ్యమంత్రి గారు చెప్పాలన్నారు. ఇప్పటికైనా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను, లైబ్రరీ గదులను, పర్మినెంట్ బిల్డింగులు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్ మెంట్స్ విడుదలచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోక్షత్ సాయి, లక్షి ్మ నర్సింహా, ఆయుష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**- ఏఐకెఎమ్ఎస్ డిమాండ్**

**ఇల్లందు అర్బన్, మార్చి 21, ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అఖిల భారత రైతు కూలి సంఘం (ఏ ఐ కె ఎమ్ ఎస్) ఇల్లందు మండల కమిటీ సమావేశం ఈ రోజు ఇల్లందు ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్న పంటను ప్రభుత్వం కనీస మద్దతు ధరకు (ఎం ఎస్ పి ) కొనుగోలు చేయాలని, దళారీ వ్యవస్థను పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు.అలాగే ఎటువంటి షరతులు లేకుండా పండిన పంటను సి సి ఐ ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం అంటూ చెప్పుకుంటూ ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేసి, ప్రైవేట్ రంగానికి ప్రోత్సాహం ఇస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో ఏ ఐ కె ఎమ్ ఎస్ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కల్తీ సీతారాములు, కార్యదర్శి మాలు, మండల నాయకులు కృష్ణ, కోటయ్య, చిన్నస్వామి, వెంకట నరసయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, తులసి తదితరులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

– ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

**ప్రభాతవార్త ఏటూరు నాగారం మార్చి 21:** మండల కేంద్రంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . రంజాన్ పర్వదినం సందర్భంగా మండల కేంద్రం లోని తాళ్లగడ్డ ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం జామ మసీదు ఇమామ్ అబ్దుల్ రావుఫ్ , జామ మసీదు అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా,రజాక్, సర్కార్, అన్ను,సులేమాన్, గియా, ఆరిఫ్, ఆఫ్రూజ్, అఫ్రిది, మత పెద్దలు గని,సలీం,మహబూబ్ ఖాన్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## టేకులపల్లి సంత వేలం పాట

**టేకులపల్లి మార్చి 21, ప్రభాతవార్త:**



టేకులపల్లి గోల్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు సోమవారం టేకులపల్లి శనివారం సంత బహిరంగ వేలంపాట నిర్వహించబడుతుంది. అని టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు గోలియాతండ సర్పంచ్ నాకా తెలిపిన వివరాలు ప్రకారం ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఈ ముందస్తు డిపాజిట్ యాభై వేల రూపాయలు నిబంధన వేలంలో పాల్గొనేవారు తప్పనిసరిగా నిబంధనలు పాటించి డిపాజిట్ మొత్తాన్ని నిబంధనల ప్రకారం జమ చేయాల్సి ఉంటుంది.కావున, ఆసక్తి గలవారు నిర్ణీత సమయంలోగా డిపాజిట్ చెల్లించి, వేలం పాటలో పాల్గొనవలసిందిగా తెలిపారు.

## ఇల్లందు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**- ఇద్దరు మహిళల దుర్మరణం**

**- ఆటోను ఢీకొన్న కారు..**

**- మసివాగు సమీపంలో విషాదం**

**ఇల్లందు అర్బన్, మార్చి 21, ప్రభాతవార్త:**



ఇల్లందు మండల పరిధిలో శనివారం సాయంత్రం చోటుచేసుకున్న భీకర రోడ్డు ప్రమాదం ఇద్దరి ప్రాణాలను బలిగొంది. మసివాగు గ్రామపంచాయతీ పరిధిలో కారు, ఆటో వేగంగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంతో స్థానికంగా తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.ఘటన వివరాల్లోకి వెళ్తే..స్థానికులు మరియు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. శనివారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో మసివాగు సమీపంలో ఎదురెదురుగా వస్తున్న ఆటో, కారు అతివేగంతో ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ప్రమాద తీవ్రతకు ఆటో తీవ్రంగా దెబ్బతినగా, అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు.ఘటనా స్థలికి 108 సిబ్బందిప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన పాదాచారులు మరియు వాహనదారులు పోలీసులకు, 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది, తీవ్రంగా గాయపడిన ఇతర బాధితులకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం వెంటనే ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసుల దర్యాప్తుసమాచారం అందుకున్న ఇల్లందు పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుల వివరాలు ఇంకా పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉంది. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించే పనిలో అధికారులు ఉన్నారు.

## తల్లాడ మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

*తల్లాడ, మార్చి 20, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తల్లాడ, అన్నారుగూడెం గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రార్థనలు చేయగా, మల్లారం, పినపాక, వెంకటాపురం, బిల్లుపాడు, కొత్త



వెంకటగిరి, మిట్టపల్లి, నూతనకల్, రంగంబంజర్, కుర్నవల్లి, కలకొడిమ, బస్వాపురం గ్రామాల్లో మసీదుల వద్ద ప్రార్థనలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు, తల్లాడ, మల్లవరం సర్పంచ్‌లు పెరిక నాగేశ్వరరావు, కటికి కిరణ్‌కుమార్‌లు ముస్లిం సోదరుల ఇళ్ళకు వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. పినపాక సర్పంచ్ గుర్రం మాత్రం గ్రామంలోని ప్రతి ముస్లిం సోదరుల ఇళ్ళకు వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, జక్కంపూడి కిషోర్, కర్నాటి లక్ష్మీరెడ్డి, ఎర్రి నరసింహారావు, నాగిరెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, గుంటుపల్లి వెంకటయ్య, దూపాటి భద్రరాజు, షేక్ ఈసుబ్, షేక్ అక్బర్ పాల్గొన్నారు.

## డిఎస్పిగా మండలానికి గుర్తింపు తీసుకురావాలి

### శిక్షణలో ఉన్న డిఎస్పికు సన్మానం

*తల్లాడ, మార్చి 20, ప్రభాతవార్త*

శిక్షణ పూర్తయ్యాక విధి నిర్వహణలో తల్లాడ మండల ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తించాలని తల్లాడ మేజర్ పంచాయితీ, మల్లారం సర్పంచ్‌లు పెరిక నాగేశ్వరరావు, కటికి కిరణ్‌కుమార్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు



రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, కర్నాటి లక్ష్మారెడ్డి, ఎర్రి నర్సింహారావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. డిఎస్పిగా శిక్షణ పొందుతున్న చింతా రాహుల్‌ను అభినందించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రూప్ 1కు ఎంపికై డిఎస్పి ఉద్యోగం పొంది ఏడాది పాటు శిక్షణ పొందుతూ తల్లాడ రాగా, పలువురు అభినందించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన రాహుల్ డిఎస్పిగా ఎంపికై విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరించి పోలీస్ శాఖకు వన్నె తెచ్చేలా శిక్షణ లోని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తండ్రి, మాజీ పిఆర్‌టియూ అధ్యక్షుడు చింతా రాజు, కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు, నాసగోని సురేష్ పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ బైక్ బహుకరణ

*తల్లాడ, మార్చి 20, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లికు చెందిన యలమందల వెంకటేశ్వర్లు అంగవైకల్యంతో బాధపడుతుండగా ఏవిపి స్వచ్ఛంద సంస్థ వారు రూ. 40,000ల ఎలక్ట్రికల్ బైక్‌ను సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ చేతుల మీదుగా శనివారం అందజేశారు. కుర్నవల్లికు చెందిన ఎక్కిరాల బజారు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటేశ్వర్లు పరిస్థితి చూసి చలించి ఎలక్ట్రికల్ బైక్ కొనివడంతో వెంకటేశ్వర్లు కుటుంబ ఆనందానికి అవదుల్లేకుండా పోయాయి.

## ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతున్న మోడీ ప్రభుత్వం

*దమ్మపేట, మార్చి 21 ప్రభాతవార్త:*

వంటగ్యాస్ ధరలను పెంచి ఇప్పుడు మరలా ప్రీమియం పెట్రోల్ ధరలను పెంచి దేశ ప్రజలపై కేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్థిక భారాలు




మోపుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. శనివారం పెంచిన పెట్రోల్ ధరలు తగ్గించాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధంలో దేశంలోని కార్పొరేట్‌లు మాత్రమే లాభాలు దండుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే వంట గ్యాస్ కమర్షియల్ గ్యాస్ ధరలను పెంచడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ క్రమంలో పెట్రోల్ ధరలు పెంచడం అంటే నిత్యవసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య మధ్యతరగతి ప్రజలకు తీవ్ర బాధలు పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మురహరి రఘు, కోడూరి కృష్ణ, రామకృష్ణ, కోటేశ్వరరావు, కొర్రాజులు, విజయలక్ష్మి కృ, యశోద తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో సీతారామ ప్రాజెక్టు కు 5 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ

*కామేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:*

ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 7 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే సామర్థం ఉన్న సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన 11 వేల కోట్ల రూపాయల నిధుల్లో 202627 ఆర్థిక బడ్జె ట్ లో 5 వేల కోట్ల రూపాయలు కేటాయిం చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ కోరారు. శనివా రం కామేపల్లి రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ రంగం కు నిధులు కేటాయిం పులు తక్కువ చేయడం, సీతారామ ప్రాజెక్టు కు కేవలం మూడు వందల ము ప్పై ఆరు కోట్ల రూపాయలు కేటాయించ డం పై శనివారం కామేపల్లి లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నీటి పారుదల ఉన్నత స్థాయి సమీక్ష సమా వేశంలో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయు టకు 11 వేల కోట్ల రూపాయలు అంచనా వేసి రాష్ట్ర బడ్జెట్లో మాత్రం గత సంవ త్సరం కేటాయింపులు 699 కోట్ల రూపా యల ఉంటే ఈ బడ్జెట్లో కేవలం మూడు వందల ముప్పై ఆరు కోట్ల రూపాయలు కేటాయించడం ప్రాజెక్టు పూర్తి చేయుటకు ప్రభుత్వం కు ఉన్న చిత్తశుద్ధి అర్థం అవ్ తుంది అని అన్నారు. వ్యవసాయ రంగం కు కూడా గత బడ్జెట్ కంటే నిధులు కేటా యింపులు తక్కువ చేశారు అని బడ్జెట్ ప్రతిపాదనలు సవరించి సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు కేటాయింపులు పెంచాలి అని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తిం పు తోపాటు సబ్సిడీలు రాయితీలు ప్రోత్సా హకాలు కు అవసరమైన నిధులు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలం గాణ రైతు సంఘం శ్రీనివాస్, సిఐటియు మండల కార్యదర్శి బి.శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు సింగం వెంకన్న, బాలాజీ, రవి, లాలు, వెంకటేశ్వర్లు, వీరయ్య, సేటియా, రమణ, దీవెల నరసింహారావు కె.భద్రయ్య, డి.రంగయ్య తదితరులు పా ల్గొన్నారు.








## రాష్ట్రస్థాయి పోటీలకు విగ్నేష్ ఎంపిక

*దమ్మపేట రూరల్ మార్చి 21 ప్రభాత వార్త :*



హైదరాబాదులో జరిగిన సీనియర్స్ బాయ్స్ రాష్ట్రాయి సెలక్షన్స్ లో సౌత్ జోన్ కు దమ్మపేట పీఎం శ్రీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి. విగ్నేష్ ఎంపికయ్యాడు. ఈనెల 21, 22 తేదీల్లో ఒంగోలులో జరిగే సౌత్ జోన్ పోటీల్లో పాల్గొన్నాడు. విగ్నేష్ ఎంపిక ఇవ్వడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. ఉషారాణి, పిడి మల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## ఏకులపోతమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా దొడ్డ నరేష్

*దమ్మపేట రూరల్ మార్చి 21 ప్రభాతవార్త :*

దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఏకులపోతమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ గా మరోసారి దొడ్డ నరేష్



ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దొడ్డ నరేష్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానన్నారు. అలాగే వచ్చే తిరునాళ్ల లోపు కళ్యాణ మండపం పూర్తి చేస్తానని తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో హుండీ పాట నిర్వహించగా రూ : 3,20,000/ లకు చైర్మన్ గా ఎన్నికైన దొడ్డా నరేష్ పాడటం జరిగింది. ఆలయ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు ఏకుల పోతమ్మతల్లి భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఈనెల 25న దమ్మపేట వారపు సంత వేలంపాట

*దమ్మపేట, మార్చి 21 ప్రభాతవార్త:*

ఈనెల 25న దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో 202627



సంవత్సరమునకు గాను గ్రామ పంచాయతీ పరిధిలో వారాంతపు సంత వేలం పాట జరుగుతుందని కార్యదర్శి బండి అనంత కుమార్ తెలిపారు. ఈ వేలంకు రూ.1,15,000ల మద్దతు ధర నిర్ణయిస్తూ భద్రాద్రి కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయము వారు ఉత్తర్వులు జారీ చేశారు. వేలం పాటను గ్రామ పంచాయతీ సర్పంచ్, మండల పంచాయతీ అధికారి వారి సమక్షములో నిర్వహించబడుతుందని, వారాంతపు సంత వేలంపాటలో పాల్గొనే వారు రూ.5వేల ధరావత్తు సొమ్ము జమ చేయడానికి, వేలం పాట లో పాల్గొనటానికి ఆసక్తి గలవారు సకాలంలో హాజరు కావాలని కార్యదర్శి తెలిపారు.

# రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు

**వైరా టౌన్ మార్చి 21 (ప్రభాత వార్త)**

వైరా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులకు రాజకీయ పార్టీల నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక దీక్ష చేపట్టి ప్రార్థనలు నిర్వహించడం మంచి శుభప్రదం అని అన్నారు. అల్లా దీవెనలు ప్రతి ఒక్కరికి అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు షేక్ రసూల్, ఉపాధ్యక్షులు షేక్ మేరా సాహెబ్, కమిటీ సభ్యులు గౌస్. రెహమాన్.మేర కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాప మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా నాయకులు బొర్ర రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ జయపాల్, ముస్లిం సోదరులు మత పెద్దలు పాల్గొన్నారు.



# మృతి చెందిన పంచాయతీ కార్మికుడు సర్వయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**కామేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు పోతుల సర్వయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.తోటి కార్మికులు రూ.8వేలను ఆర్థిక సహాయం గా వారి కుటుంబానికి శనివారం అంద జేశారు.సర్వయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.అనంతరం గ్రామ పం చాయతీ కార్మికుల సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప నిచేస్తూ మృతి చెందిన కార్మికులకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని కోరా రు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నా యకులు మేకల మల్లికార్జునరావు, మల్లెంపాటి వెంకటేశ్వర్లు,బోడ వెంకటేష్, వెంకటేశ్వర్లు, మంగీలాల్,జరపల రాందా స్,రాంబాబు, వీరన్న,పుల్లూరు శ్రీను, హతిరామ్,పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# గాజుల తండాలో కులమతాలకు అతీతంగా రంజాన్ వేడుకలు

**కారేపల్లి మార్చ్ 21 ప్రభాతవార్త**

కులమతాలకు అతీతంగా రంజాన్ పండుగ వేడుక లో పాల్గొనడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ నేతలు అన్నారు.సింగరేణి మండలం గాజుల తండా గ్రామంలో శనివారం మాజీ మండల మైనారిటీ నేత ఎస్కే గౌస్ పాషా ఇంట్లో రంజాన్ పండుగ వేడుకల్లో కాంగ్రెస్ నేతలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూరంజాన్ పండుగ ఆత్మీయతకు, మత సమరస్యానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో సోదర భావాన్ని పెంపొందించే గొప్ప పండుగగా పేర్కొన్నారు. రాష్ట్రంలో రంజాన్ పండుగను అధికారికంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. భారతదేశం గొప్ప సంస్కృతి, ప్రజాస్వా మ్య విలువలు కలిగిన దేశమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ప్రత్యేకత అని అన్నారు. మతాలు, కులాలు వేరైనా మనమంతా భారతీయులమేనని స్పష్టం చేశారు. ఇటీవల కొంతమంది మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లాభాలు పొందాలని చూస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామచందర్ కోఆర్డినేటర్ వాంకుడోత్ గాంధీ వాంకుడోత్ రాంబాబు ఎస్ కే గౌస్ పాషా ఎస్కే మహమ్మద్ పాషా ఎస్కే దస్తగిరి పాల్గొన్నారు.






# జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా షేక్ ఫత్తే మహమ్మద్

**కామేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:**

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా సీనియర్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్ నియ మితులయ్యారు.కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన ఫత్తే మహమ్మద్ ను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులను జారీ చేశారు.కాంగ్రెస్ పార్టీలో ఆయన దశాబ్దాల తరబడి బాధ్యతయుతంగా క్రియాశీలక పాత్ర ను పోషిస్తున్నారు.పార్టీ అభివృద్ధికి,ప్రజా సమస్యల పరిష్కారానికి,ఎన్నికల్లో పార్టీ విజయ సాధనకు విశేష కృషి చేశారు.అతని కృషి పట్టుదలను గుర్తించిన పార్టీజిల్లా కార్యదర్శిగా నియమించింది.ఫత్తే మహమ్మద్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ శ్రేణులు శనివారం హర్షం వ్యక్తం చేశారు.కాగా తనను జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు పిసిసి అధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు,జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,పార్టీ పెద్దలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, మరింతగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను అర్హులకు అందించి ఆదుకునేం దుకుసైనికునిలా పని చేస్తానని తెలిపారు.తన కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు



# జలాభిషేకాలు ప్రత్యేక హోమాలతో కొనసాగిన పవిత్ర బ్రహ్మోత్సవాలు

**కారేపల్లి మార్చి 21 మీ వార్త**

ప్రతినిధి సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ తల్లి పవిత్ర బ్రహ్మోత్సవాలలో భాగంగాజలాభిషేకాలు ప్రత్యేక హోమాలు తో పవిత్ర ఉత్సవాలు శనివారం రెండవ రోజు కొనసాగాయి.గుట్టపై స్వయంభూగా వెలసిన కోట మైసమ్మ అమ్మవారికి పూజారి సురేష్ శర్మ వేద మంత్రాలతో జలాభిషేకం నిర్వహించి అమ్మవారినిఅలంకరించారు. భారీ సంఖ్యలో మహిళలు కలసపు నీళ్ల తలపై ఉంచి చుట్టూ ప్రదక్షణాలు చేసి ఆ నీటితో జలాభిషేకం చేసి అమ్మవారిని అలంకరించారు. వేద పండితులు కొనమంచిలి ఫణి కుమార్ శర్మ పర్యవేక్షణలో అర్చక బృందం ప్రాతఃకాల మంటప పూజలు, పారాయణాలు అమ్మవారికి నవ కలశ స్థపనము, భ్రమరాంబ సమేత రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభి రామారావు విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి జలబిందల అభిషేకము, మహిళల సామూహిక కుంకుమార్చన, తీర్థ ప్రసాద వినియోగం, వేద పారాయణం ,మహా విద్యా పారాయణం, పవిత్రంగా హోమములు, మహాకాళి, మహాలక్ష్మి ,మహాసరస్వతి, కోట మైసమ్మ అమ్మవారికి ప్రీతిగా బగలాముఖి మంత్ర హోమము, అనంతరం నీరాజనం, మంత్రపుష్పములు, దర్బారు సేవ, నక్షత్ర హారతి భక్తులకు తీర్థప్రసాదాలు నిర్వాహ కమిటీ ఎండోమెంట్ సిబ్బంది అందజేశారు. గత 13 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలో ఇల్లందు మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించబడుతున్నాయి. దాతల సహాయ సహకారాల తోటి ఘనంగా నిర్వహించబడుతున్నాయి.రెండవ రోజు శనివారం సుమారు 1200 భక్తులు అన్న ప్రసాద కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల ఎండోమెంట్ సిబ్బంది లలిత సాయి మోహన కృష్ణ అన్నదానానికి దాతలుగా జక్కుల రామకోటేశ్వరరావు సామాజికవేత్త మణుగూరు జక్కుల శంకర్ రావు సిఐ జక్కుల వెంకటగిరి కృష్ణారావు కార్యక్రమ కన్వీనర్ గా తాటిపల్లి సుబ్బారావు ఏలుగురు మధుబాబు సైఫా రాజశేఖర్ గందే సురేష్ చందా చక్రధర్ నూక ఆనందరావు అర్వపల్లి రాధాకృష్ణ వ్యామసాని జనార్ధన్ రావు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రంజాన్ వేడుకలు..

## భక్తి శ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు ముగిసిన నెల రోజుల..

## రంజాన్ ఉపవాసాలు..

**ఏన్కూరు,మార్చి 21, ప్రభాత వార్త :**

ముస్లింల ఆరాధ్య దైవం అల్లా..అనుసరణీయ గ్రంథం..అల్లా ప్రసాదించిన ది వ్య ఖురాన్ ముస్లింల జీవన విధానాన్ని ఇస్లాం మార్గ నిర్దేశనం చేసింది.ఇస్లాం సూచించిన ఐదు మార్గ నిర్దేశ కాలలో రంజాన్ ఉపవాసాల పాటింపు ఒకటి. ఎవరైతే నెలరోజుల పాటు ఉపవాసాలు పాటిస్తారో వారు అల్లా కృపకు పా త్రులవుతారంటూ ఇది మినహాయింపు లేని ఖురాన్ గా నిర్దేశం జరిగింది.ము స్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పండుగను మండలం లో ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఫిబ్రవరి19వ తేదీ నుంచి ముస్లిం సోదరులు రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభించారు.దాదాపు 30 రోజుల పా టు దీక్షల రో జులలో 24 గంటల్లో సుమారు15 గంటలపాటు ఉపవాసం పా టిస్తూ..ఆ సమయంలో ఎలాంటి అన్నపానీయాలు తీసుకోకుండా గడపడం నిత్యం అల్లా నామస్మరణతో దివ్య ఖురాన్ పఠనంతోను..ఐదువేళ్లలా నమా జు ఆచరణ తోను..రాత్రివేళ ప్రత్యేక తారా విహర్ ప్రార్థనలు..జాగరణ రాత్రు లు..లోక కళ్యాణం కోసం ఐత్తేకాఫ్ ప్రత్యేక దీక్షలు..అనంతరం ప్రత్యేక ప్రార్థన లు తరువాత రంజాన్ ఉపవాస దీక్షలు విరమింకున్నారు..రంజాన్ పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని గార్లఒడ్డు..తిమ్మరావుపేట..బురదరాఘవాపురం..రాయమాదారం..తూతక్కలింగన్నపేట.. ఏన్కూరు గ్రామాలలోని మసీ దుల వద్దకు ఉదయం ముస్లిం సోదరులు కొత్తబట్టలు ధరించి పెద్ద ఎత్తున హా జరై ఈద్ నమాజ్..ఈద్..ఉల్..పితుల్ నమాజులు ముస్లిం సోదరులందరూ నిర్వహించారు.ఈ సందర్భంగా మత పెద్దలు..రంజాన్ పర్వదిన విశిష్ట తను తెలిపే ఖురాన్ సందేశాన్ని వినిపించి ముస్లించే రంజాన్ ప్రార్థనలు చేయించా రు.రంజాన్ పర్వదినం ముస్లింలందరికీ అత్యంత ప్రీతికర మైందని..ముఖ్య మైందని వారు పేర్కొన్నారు.పరమత సహనం పాటించి అందరితో సోదరి భా వంతో మెలగాలని సూచించారు.ఆత్మ సంతృప్తితో అల్లాను ప్రార్థిస్తే కష్టాలన్నీ తొలగి శుభం చేపడుతుందని తెలిపారు.ప్రతి వ్యక్తి దానగుణం కలిగి ఉండాల ని..తన కున్న దాంట్లో దానం చేయడమే గొప్ప లక్ష్యంగా భగవంతుడు పేర్కొ న్నారని గుర్తు చేశారు.మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు.సర్వ మతాల సారం ఒకటేనని..ఉపవాస దీక్షలు..ఆరాధన ప్రార్థనలు..వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాలు ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ పర్వ దినం రోజున ఉదయమే తమ సమీపంలోని మసీదుల వద్దకు వెళ్లి ప్రత్యేక నమాజులో పాల్గొన్నారు.నమాజ్ ముగిసిన అనంతరం తమ బంధుమిత్రులను ఆప్యాయంగా అలింగనం చేసుకొని తమ ఆప్యాయతలను చాటుకున్నారు.చిన్నారులు సైతం అలింగనం చేసుకుని పరస్పర శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు.ప్రతి ఒక్కరిని స్నేహ భావంతో పలకరిస్తూ ఈద్ ముబారక్ పండగ శుభాకాంక్షలు తెలియ జేశారు.రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇరుగు..పొరుగు వారిని ముస్లింలు తమ ఇంటికి ఆహ్వానించి ప్రత్యేకంగా తయారు చేసిన సేమియా పాయసాన్ని పంపిణీ చేశారు.పలు గ్రామాలలో ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ..టిఆర్ ఎస్ పార్టీ నాయకులు మసీదుల వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సం దర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



# ట్రంప్ వలన ప్రపంచానికి ముప్పు....

## - ట్రంప్‌తో అంట కాగుతున్న మోడీ..

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు..

**సత్తుపల్లి మార్చి 21 ప్రభాతవార్త:**

అమెరికా అధ్యక్షుడు ట్రంపు వ్యవహార శైలి, యుద్ధోన్మాదం ప్రపంచానికి ముప్పుగా ఏర్పడిందని ట్రంపును అంటకాగుతున్న ప్రధాని మోడీ విదేశాంగ విధానాలు మన దేశ ప్రజలకు శాపంగా మారాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నరసింహారావు అన్నారు. సిపిఐ సత్తుపల్లి టౌన్ ముఖ్యుల సమావేశం విశ్వశాంతిస్కూల్లో దారా భీమయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నరసింహారావు మాట్లాడుతూ ప్రపంచం పై తన ఆధిపత్యాన్ని కొనసాగించడం కోసం గల్ఫ్ లో ఆయిల్ నిక్షేపాలు దొంగిలించడం కోసం అణ్వాయుధాలు పేరుతో అంతర్జాతీయ సూత్రాలను ఉల్లంగించి ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై దురాక్రమణ యుద్ధానికి పాల్పడుతున్న అమెరికా అధ్యక్షుడు ట్రంపు విధానాలు ఈ ప్రపంచానికి పెనుముప్పుగా ఉన్నాయని అన్నారు. తన మాట వినని దేశాల దగ్గర ఉన్న ఆయిల్ నిక్షేపాలను దొంగిలించడం కోసం ఆ దేశ సార్వభౌమత్వం పై దాడి చేస్తూ ఆ దేశ ప్రజలను పిల్లలను కర్కశంగా చంపుతున్నారని సింగ్ విమర్శించారు. రానున్న కాలంలో ఇదే విధానాన్ని కొనసాగిస్తూ క్యూబా ఇంకా కొన్ని దేశాలపై దాడికి సిద్ధంగా ఉన్నాడని అన్వాయిదాలు ఉన్నాయని నెపంతో గతంలో ఇరాక్ పై దాడి చేసి ఆ దేశాధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ని హతమార్చిన ఆనాటి పాలకులు నేడు ఇరాన్ పై దాడులకు పాల్పడుతూ ఇజ్రాయిల్ అడ్డం



పెట్టుకొని యుద్ధాన్ని కొనసాగిస్తున్న తీరు దుర్మార్గమైనదని విమర్శించారు .అలాంటి యుద్ధ పిపాసికి వంత పాడుతూ మనదేశ అలీన విదేశాంగ విధానాన్ని అమెరికా ముందు తాకట్టు పెడుతూ అమెరికాకు మోకరిల్లుతున్న మోడీ విధానాల ఫలితంగా ఈ దేశంలో 140 కోట్ల మంది ప్రజానీకం అనేక ఇబ్బందులు పడుతున్నారని, వంటగ్యాసు డీజీలు, పెట్రోల్, కొరత ఏర్పడి సామాన్యులు బ్రతకటం ఇప్పటికే భారంగా మారిందని అన్నారు. మన దేశ ప్రధాని మోడీ ఇజ్రాయిల్ ని పితృదేశంగా పేర్కొనటం అవమానకరమని ప్రజలు భావిస్తున్నారన్నారు. ఇప్పటికైనా మోడీ తన విదేశాంగ విధానాన్ని సమీక్షి ంచుకొని ట్రంప్ విధానాలను వ్యతిరేకించాల్సి న అవసరం ఉందని యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజలు పడుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధమవుతుందని ఆయన వివరించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ టౌన్ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య టౌన్ కమిటీ సభ్యులు రాజశేఖర్ ,భీమయ్య,సుధాకర్ ,నరసింహారావు ,రామకృష్ణ వెంకటేశ్వర్లు సూర్య ప్రకాష్ , ప్రసాద్, సురేష్ చైతన్య సత్య ప్రసాద్ వెంకటేష్ రాము కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

## - వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ మట్ట..

## - మున్సిపల్ చైర్ పర్సన్..

**సత్తుపల్లి మార్చి 21 ప్రభాతవార్త:**



రంజాన్ పండుగ పర్వదినాన్నిపురస్కరించుకొనిసత్తుపల్లి పట్టణంలోని జవహర్ నగర్ ఈద్గా లో శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ఈద్గాలో మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదరులకు అన్ని విధాల తోడుగాఅండగాఉంటుందని , వారి



అభివృద్ధికి సహకరిస్తుందని రంజాన్ పండుగ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులు గల ప్రతి ఒక్కరికి మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. రాజకీయ చరిత్రలో మొట్టమొదటిసారి సత్తుపల్లి పట్టణంలో ముస్లిం మహిళకు మున్సిపల్ కమిషనర్ గా రిహానా బేగం కమల్ పాషానీ మించడం జరిగిందని ఈ సందర్భంగా డాక్టర్ మట్ట ముస్లిం సోదరులకు తెలియజేశారు. సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మునిసిపాలిటీ అభివృద్ధి చెందుతుందని హామీ ఇచ్చారు. పట్టణంలో అతి త్వరలో షాదీఖానా, ఈద్గా అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమలపాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత, ముస్లిం కౌన్సిలర్స్ గ్రాండ్ మోలాలి, హకీమ్, షరీఫ్ సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు సత్తుపల్లి పట్టణ మండలం ముస్లిం సోదరులు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# రంజాన్ సందర్బంగా తేనేటి విందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర్ రోడ్ లో గల కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఇంట్లో రంజాన్ పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన తేనేటి విందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి,కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, సంతాన వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ ధారా రంగా , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆలకుంట నరసరావు , 20 వార్డ్ కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి



చందర్రావు, కాంగ్రెస్ నాయకులు పోట్రు అర్జున్ రావు, దామల రాజు, ఉబ్బన ప్రభాకర్ రావు ,వేము దినాకర్ , తక్కెళ్ళపాడు దుర్గాప్రసాద్, పెద్ద బోయిన శీను , పొన్నూరు వెంకటేశ్వరరావు , పసుపులేటి శీను, తోట సుబ్బారావు, కుంచాల గురవయ్య , చెన్నుపాటి బాజీ ,షేక్ ఇంతియాజ్, షేక్ బాజీ బాబా , షేక్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# 58వ డివిజన్లో రంజాన్ వేడుకలు...

## - దుస్తులు పంపిణి చేసిన కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ దంపతులు...

**కొత్తగూడెం టౌన్, మార్చి 21 ప్రభాతవార్త:**

కుల మతాలకు అతీతమైన పండుగ రంజాన్ అని 58వ డివిజన్ కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ అన్నారు. శనివారం కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ హనుమాన్ బస్తీలో వారి నివాసంలో పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని "కుల మతాలకు అతీతంగా, మానవత్వమే పరమార్థంగా జరుపుకునే పవిత్ర పండుగ రంజాన్ నిర్వహించారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, మన సమాజం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులకు, చిన్నారుల సంరక్షణలో పాలుపంచుకునే అంగన్వాడీ టీచర్లు మరియు ఆయమ్మలకు కార్పొరేటర్ దంపతులు చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. సేవా దృక్పథంతో పనిచేస్తున్న వారందరికీ ఈ పండుగ వేళ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమం నిర్వహించి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత వారితో కలిసి చేసి, తర్వాత సమావేశం నిర్వహించి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 12 రోజుల కార్యక్రమంలో భాగంగా డివిజన్ అబివృద్ధి లో వారి పాత్రను కొనియాడారు. ఇదే విధంగా మనం సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.




# రైతులకు వ్యవసాయ యాంత్రిక ఆధునిక పరికరాల పంపిణీ

**కల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త:**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యాంత్రిక ఆధునిక పరికరాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్ ముఖ్య అతిదులుగా పాల్గొని రైతులకు ఆధునిక పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో రూప మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రికరణ పథకం 2020 26, 19 రోటవేటర్లు, 11 కల్టివేటర్స్, 21, తైవాన్ ఫెయిర్, మొత్తం అమోంట్ 14 లక్షల 7000, రూపాయల పరికరాలు అందజేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ దారా రంగా , కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివరావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, పెద్ద కోరుకోండి గ్రామ సర్పంచ్ దేవరపల్లి నాగమణి, కల్లూరు అప్పయ్య శివాలయ గుడి చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, రాళ్ల బంజర సర్పంచ్ రవీందర్ నాయక్, కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్లు పెద్ద బోయిన నరసింహారావు, ఖమ్మంపాటి రాధా వీరస్వామి, భూక్యరాంబాయి దాసరి సుధారాణి , కృష్ణం శెట్టి లక్షీ ్మ కొండలరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవవరపు సత్యనారాయణ, దామల రాజు, పోట్రూ అర్జున్ రావు, వేము దినకర్ ఉబ్బన ప్రభాకర్ రావు,నోటి కృష్ణారెడ్డి, మట్టా రామకృష్ణ, కాటేపల్లి కిరణ్, తోట జనార్ధన్, తక్కెళ్ళపాడు దుర్గాప్రసాద్, మేకల రవ , శ్రీరామ్, రామారావు సంగేపు, రాంబాబు , శంకర్ ,జంగా పిచ్చి రెడ్డి, లక్కిరెడ్డి ఏసురెడ్డి, సతీష్ శర్మ, పొనుగుమాటి కమలాకర్, పరిమి భరత్, ,పొన్నూరు వెంకటేశ్వరరావు, రేపాకుల రామకృష్ణ ,తోట సుబ్బారావు, రాజబోయిన శీను, సంపసాల వెంకటకృష్ణ , దామల సురేష్, షేక్ అఫ్రోజ్,దారావత్ రవికుమార్, రవి, శీలం నాగిరెడ్డి , వాసు, నరసింహారావు, పాములపాటి మురళి, పాముల పాటి వెంకటేశ్వరరావు, గుగులోతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి గిరివాణి కార్యక్రమం

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 21:**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈ నెల 23వ తేదీన సోమవారం ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజావాణి గిరివాణి (గిరిజన దర్బార్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.



## పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి..

## న్యూడెమోక్రసీ నాయకుల డిమాండ్

*కూసుమంచి, మార్చి 21 (ప్రభాతవార్త) :*

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కూసుమంచి సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కూసుమంచి మండలకేంద్రంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు



నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లీటర్ పెట్రోల్ పై 2.35, డీజిల్ పై రూ.15లు పెంచటం వల్ల నిత్యావసర వస్తువుల రేట్లు, రవాణా చార్జీలు రైతుల భూముల దున్నే యంత్రాల రేట్లు అమాంతం పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు, రైతులు కార్మికులు సామాన్యులపై కోట్ల రూపాయల భారం పడి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో కీలుబొమ్మగా మారి భారతదేశ సార్వభౌమాధికారాన్ని ట్రంపు కాల దగ్గర తాకట్టు పెట్టాడని, ట్రంపు ఆదేశాల అనుసారంగానే పనిచేస్తున్నాడు. మనదేశానికి కావలసిన పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ఎక్కడ కొనమంటే అక్కడ కొంటున్నాడని విమర్శించారు. మన దేశానికి ఇరాన్ మిత్ర దేశం అయినప్పటికీ ఆ దేశం మీద అమెరికా ఇజ్రాయిల్ అప్రజాస్వామికంగా దాడి చేసి ఆ దేశ సుప్రీమ్ అయతుల్లా ఖమేనీని హత్య చేసినా ఖండించలేని స్థితిలో మోడీ ఉన్నాడని అన్నారు. ఆసియా దేశాలపైన పెత్తనం కోసం ఆదేశాలలో ఉన్న ఆయిల్ వనరులు దోచుకోవటం కోసం అమెరికా చేస్తున్న యుద్ధం వలన ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇరాన్ హార్మోజ్ జలసంధిని మూసి వేయడం వల్ల ఈ పరిస్థితి నెలకొన్నదని అన్నారు. అయినా మన దేశానికి రష్యా తక్కువ ధరకు ఆయిల్ ను, సప్లై చేస్తామని చెప్పినప్పటికీ ట్రంపు ఈ నెల రోజులు రష్యా వద్ద ఆయిల్ కొనుగోలు చేయవచ్చు అని పర్మిషన్ ఇచ్చినా కూడా మోడీ పెట్రోలు, డీజిల్ రేట్లు పెంచి ప్రజలపై భారం వేయటం అత్యంత దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజలు వంట గ్యాస్ దొరకక ఒక్క సిలిండర్ రూ.2000 నుండి 3000 పెట్టి బ్లాకులో కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఇది చాలదా అన్నట్లు మరల పెట్రోల్, డీజిల్, రేట్లు పెంచడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా పెంచిన రేట్లను వెంటనే తగ్గించి ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన అందించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు మాతంగి రామస్వామి, చెరుకుపల్లి వీరయ్య, బుర్ర సైదులు, బత్తుల ఉప్పలయ్య, మల్సూరు, కోటయ్య, వీరభద్రం, రాజేష్, ప్రకాష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన వైరా

## ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

*వైరా టౌన్ మార్చి 21 (ప్రభాతవార్త)*

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ దర్గా వద్ద నిర్వహిస్తున్న ప్రార్థనల నందు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఫోన్ ద్వారా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసం జరుపుకుంటారని ఆ అల్లా వైరా నియోజకవర్గ ప్రజలపై ముఖ్యంగా ముస్లిం సోదరులపై ఆశీస్సులు ఉంచాలని వారు కోరుకున్న కోరికలు నెరవేరాలని ముస్లిం కుటుంబ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మసీద్ కమిటీ చైర్మన్ రసూల్ ముస్లిం ప్రార్థనల కొరకు ఎమ్మెల్యే స్థలం కేటాయించడం సంతోషమని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి ముస్లిం సోదరులు జీవితాంతం రుణపడి ఉంటారని వారు తెలియజేశారు.



## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు..

### కూసుమంచిలో వెల్లివిరిసిన మతసామరస్యం

*కూసుమంచి, మార్చి 21 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలో రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం ముస్లింలంతా ఈద్గా వద్ద ప్రత్యేకప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లింమతపెద్దలు ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు.



ఒకరికొకరు అలాయ్ బలాయ్ తీసుకుని దీవెనలు అందుకున్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా మండలకేంద్రంలో పలు సెంటర్లలో హిందూ ముస్లిం భాయి..భాయి అంటూ ఆలింగనం చేసుకుని మతసామరస్యానికి ప్రతీకలు భారతదేశంలో పండుగలు అని చాటి చెప్పారు. ఒక్కరోజు తేడాతోని తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలలో కూడా ముస్లింలు పాల్గొని హిందువులకు శుభాకాంక్షలు తెలుపుకుని మనమంతా ఒక్కటే అని చాటిచెప్పారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలు హిందువులను ఆహ్వానించి సేమియా అందజేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలలో మండలంలోని ముస్లింలంతా పాల్గొన్నారు.

## జానీ అన్న మీ సేమియా విందు బాగుంది

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం

### ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి కితాబు

*ప్రభాత వార్త ఖమ్మం రూరల్*

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎదులాపురం మున్సిపాలిటీలోని మద్దులపల్లి గ్రామంలో అక్కడి సిపిఐ పార్టీ నాయకుడు షేక్ జానీ మియా తన నివాసం వద్ద సేమియా విందును శనివారం ఏర్పాటు చేశాడు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ తుంబురు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జానీ మియాను అలింగనం చేసుకుని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జానీ మియా రంజాన్ సూచికగా స్వీట్ తినిపించాడు. అనంతరం సేమియా విందును ఏర్పాటు చేయగా దయాకర్ రెడ్డి సేవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా మీరు ఏర్పాటు చేసిన సేమియా విందు ఎంతో అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. తొలుత అక్కడి ఈద్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేస్తుండగా దయాకర్ రెడ్డి వారిని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కౌన్సిలర్లు దండి రంగారావు, ఇనుప రాంబాబు, కృష్ణకుమారి, కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు నల్లపునేని వెంకటేశ్వర్లు గొడ్డు గొర్ల గురునారాయణ పాల్గొన్నారు.








## ఘనంగా రంజాన్ పర్వదినోత్సవం వేడుకలు

*నేలకొండపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:*

రంజాన్ పర్వదినోత్సవంను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి నందు ముస్లీమ్ సోదరులు రంజాన్ పర్వదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద ముస్లీమ్ సోదరులు సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం, ముస్లీమ్ సోదరులు



పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆతర్వాత, బంధువులను, స్నేహితులను తమ ఇళ్ళకు ఆహ్వానించి సేమియా పాయసంను అందచేసారు. ఈ నమాజ్ ప్రార్ధనా కార్యక్రమంలో ముస్లీమ్ సోదరులు ఎండి మహబూబ్ అలీ, షేక్. సుభాన్ మియా, అహ్మద్, అబ్దుల్, సత్తార్, షాకీర్, రహీమ్, ఎండి వాజిద్, జహీర్, షేక్. షరీఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, బోదులబండ, చెరువుమాదారం, రాజేశ్వరపురం తదితర గ్రామాలలో ముస్లీమ్ సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## కబ్జాకు గురైన స్థలమును స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

*నేలకొండపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:*

రాయగూడెం గ్రామం నందు కబ్జాకు గురైన కచ్చీరు బడి స్థలమును శనివారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కబ్జాకు గురైన



కచ్చీరు బడి స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసి ప్రీకాస్ట్ వాల్ నిర్మాణం విషయమై ఆ గ్రామ సర్పంచ్ బోయిన వేణు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నేలకొండపల్లి మండల తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. దీంతో మండల తహసిల్దార్, ఆర్.ఐ కబ్జాకు గురైన స్థలం ను సందర్శించి విచారణ జరిపారు. స్థలం కబ్జాకు గురైందని నిర్ధారించిన అధికారులు జెసిబి తో అక్రమంగా ఏర్పాటు చేసిప్రీకాస్ట్ వాల్ ను తొలగించి స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు..

కూసుమంచిలో వెల్లివిరిసిన మతసామరస్యం

కూసుమంచి, మార్చి 21 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలకేంద్రంలో రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం ముస్లింలంతా ఈద్గా వద్ద ప్రత్యేకప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లింమతపెద్దలు ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు అలాయ్ బలాయ్ తీసుకుని దీవెనలు అందుకున్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా మండలకేంద్రంలో పలు సెంటర్లలో హిందూ ముస్లిం భాయి..భాయి అంటూ ఆలింగనం చేసుకుని మతసామరస్యానికి ప్రతీకలు భారతదేశంలో పండుగలు అని చాటి చెప్పారు. ఒక్కరోజు తేడాతోని తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలలో కూడా ముస్లింలు పాల్గొని హిందువులకు శుభాకాంక్షలు తెలుపుకుని మనమంతా ఒక్కటే అని చాటిచెప్పారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలు హిందువులను ఆహ్వానించి సేమియా అందజేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలలో మండలంలోని ముస్లింలంతా పాల్గొన్నారు.



